బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో,

# Glossary – ఇస్లామీయ పదాల నిఘంటువు

| అరబీ పదం | తెలుగు భావం |
|---|---|
| అబ్ద్ العبد | ఒక దాసుడు, అబ్దుల్లాహ్-అల్లాహ్ యొక్క దాసుడు. |
| అఖీఖహ్ العقيقة | పసిబిడ్డ పుట్టుకకు కృతజ్ఞతగా - బాలికైతే ఒకటి, బాలుడైతే రెండు గొర్రెలను అల్లాహ్ పేరు పై బలి ఇవ్వటం. సహీహ్ బుఖారీ 7వ గ్రంథంలోని అఖీఖాహ్ అధ్యాయం పేజీ 272. |
| అఖీఖ్ العقيق | మదీనా పట్టణానికి 7 కి.మీ. దూరంలో, పశ్చిమ దిక్కున ఉన్న ఒక లోయ |
| అఖ్ర హల్ఖా عقرى حلقى | అయిష్టాన్ని, అనంగీకారాన్ని ప్రకటించే ఒక విధమైన ఆశ్చర్యార్థక భావప్రకటన. |
| అజ్ల్ العزل | సంభోగానికి అంతరాయం కలిగించటం. భార్యాభర్తల మధ్య కలయిక జరుగుతున్నప్పుడు, పిల్లలు జన్మించకుండా నిరోధించే ప్రయత్నంలో, యోనిలో నుండి పురుషాంగాన్ని వీర్యస్ఖలన సమయంలో, బయటకు తీసివేయటం. |
| అజ్లామ్ الأزلام | భాషాపరంగా దీని అర్థం - బాణాలు. కాని ఇక్కడ, ఇస్లాంకు పూర్వం గడిచిన అజ్ఞాన కాలంలో తమ అదృష్టాన్ని లేక దురదృష్టాన్ని తెలుసుకోవటానికి, అరబ్ వాసులు వాడిన ప్రత్యేక బాణాలని అర్థం. |

అజ్వాహ్ **العجوة** ప్రత్యేకమైన మంచి రకపు ఖర్జూరపు పండు.

అదాన్ الأذان నమాజు సమయం ఆసన్నమైనది,కాబట్టి 'నమాజుకు హాజరయి, సాఫల్యం పొందటానికి రండి' అని పిలిచే పిలుపు. అదాన్ పలుకులు -
అల్లా...హు అక్బర్ = అల్లాహ్ మహోన్నతుడు,
అల్లా...హు అక్బర్ = అల్లాహ్ మహోన్నతుడు,
అల్లా...హు అక్బర్ = అల్లాహ్ మహోన్నతుడు,
అల్లా...హు అక్బర్ = అల్లాహ్ మహోన్నతుడు,
అష్ హదు అల్లా...ఇలా...హ ఇల్లల్లా...హ్ = ఆ ఒక్క ఏకైక ఆరాధ్యుడు (అల్లాహ్) తప్ప వేరే ఆరాధ్యులు ఎవ్వరూ లేరని నిశ్చయంగా నేను సాక్ష్యమిస్తున్నాను,
అష్ హదు అల్లా...ఇలా...హ ఇల్లల్లా...హ్ = ఆ ఒక్క ఏకైక ఆరాధ్యుడు (అల్లాహ్) తప్ప వేరే ఆరాధ్యులు ఎవ్వరూ లేరని నిశ్చయంగా నేను సాక్ష్యమిస్తున్నాను,
అష్ హదు అన్..న్న ముహమ్మదర్రసూలుల్లా..హ్ = ముహమ్మద్ అల్లాహ్ యొక్క సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను,
అష్ హదు అన్..న్న ముహమ్మదర్రసూలుల్లాహ్ = ముహమ్మద్ అల్లాహ్ యొక్క సందేశహరుడు అని నేను సాక్ష్యమిస్తున్నాను,
హయ్..య్యా..అఁలశ్శలా..హ్=నమాజు వైపుకు రండి,
హయ్..య్యా..అఁలశ్శలా..హ్=నమాజు వైపుకు రండి,
హయ్..య్యా..అఁలల్ ఫలా..హ్=సాఫల్యం వైపుకు రండి
హయ్..య్యా..అఁలల్ ఫలా..హ్=సాఫల్యం వైపుకు రండి
అల్లా...హు అక్బర్ = అల్లాహ్ మహోన్నతుడు,
అల్లా...హు అక్బర్ = అల్లాహ్ మహోన్నతుడు,
లా..ఇలాహ ఇల్లల్లా...హ్ = ఒక్క ఏకైక ఆరాధ్యుడు (అల్లాహ్) తప్ప వేరే ఆరాధ్యులు ఎవ్వరూ లేరు. సహీ బుఖారీ హదీథ్ గ్రంథపు సంకలనం 1వ భాగం,334 పేజీ

| | |
|---|---|
| **అన్సార్ الأنصار** | ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క మదీనా సహచరులు. వారు ఇస్లాం ధర్మాన్ని స్వీకరించి, దానిని మనస్ఫూర్తిగా సమర్థించారు. కట్టుబట్టలతో జన్మభూమిని వదిలి, తమ వద్దకు వలస వచ్చిన మక్కా వాసులకు మనస్ఫూర్తిగా సహాయ సహకారాలు అందించినారు. |
| **అమహ్ الأمة** | బానిస స్త్రీ |
| **అమానహ్ الأمانة** | నమ్మిక, నైతిక బాధ్యత, నిజాయితీ మరియు అల్లాహ్ చేయమని ఆజ్ఞాపించిన ప్రతి ఒక్క పని, కార్యం, ఆచరణ. |
| **అయ్యామ్ అత్తష్రీఖ్ أيام التشريق** | ఇస్లామీయ కాలెండరు 12వ నెల దుల్ హిజ్జాహ్ లోని 11, 12 మరియు 13వ తేదీల కోసం ప్రత్యేకంగా వాడే పదం. |
| **అయ్యిమ్ الأيم** | లైంగిక, రతి అనుభవం పొంది ఉన్న మహిళ, ఆవిడ విధవరాలు కావచ్చు లేక విడాకులు పొందిన స్త్రీ కావచ్చు. |
| **అరఫహ్ عرفة** | హజ్ నెల 9వ తేదీ - ఇస్లామీయ బోధనల ప్రకారం హజ్ యాత్రికులు సూర్యాస్తమయం వరకు అరఫాత్ మైదానంలో నిలుచుని ప్రార్థనలు చేసే పవిత్ర దినం. |
| **అరఫాత్ عرفات** | ప్రఖ్యాత అరఫాత్ మైదానం. మక్కా నగరానికి ఆగ్నేయ దిక్కు (southeast) న దాదాపుగా 25 కి.మీ. దూరంలో ఉన్న పవిత్ర యాత్రా స్థలం. |
| **అరబఆహ్ الأربعة** | నలుగురు హదీథ్ వేత్తలు - అబు దావూద్, నిసాయి, థిర్మిథీ, ఇబ్నె మాజా |
| **అరాక్ الأراك** | సివాక్ - పళ్ళు తోముకునే పుల్ల. |

| | |
|---|---|
| అర్ష్ الأرش | అనవసరంగా, ఇతరులను గాయ పరచినప్పుడు, గాయం చేసినతను, గాయపడినతనికి ఇచ్చే నష్టపరిహారం. |
| అల్ ఫాతిహా الفاتحة | దివ్యఖుర్ఆన్ లోని మొదటి అధ్యాయం. అరబీ భాష లోని ఈ పదానికి అర్థం 'ఆరంభం' |
| అల్లాహు అక్బర్ الله اكبر | అల్లాహ్ మహోన్నతుడు. |
| అఃశబహ్ العصبة | మరణించిన వ్యక్తి యొక్క తండ్రి వైపు మొత్తం పురుష బంధువులు. |
| అఃశ్ర్ العصر | సాయంకాలం. అసర్ నమాజు సమయం. |
| అశ్.హా బుశ్శుఫ్ఫహ్ أصحاب الصفة | ఎల్లప్పుడూ మదీనా పట్టణంలోని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క మస్జిదె నబవీలోనే ఉంటూ, ప్రవక్త వద్ద ఇస్లామీయ ధర్మాన్ని అభ్యసించిన, దాదాపు 80 లేక అంత కంటే ఎక్కువ సహచరులు - సహాబాలు. వారు కటిక బీదతనంలో నివసించేవారు. |
| అశ్.హా బు స్సునన్ أصحاب السنن | ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఇస్లామీయ ధర్మశాస్త్ర ఆదేశాలను వివరించే హదీథ్ లను జమ చేసిన సంకలనకర్తలు. |
| అహ్కామ్ الأحكام | "చట్టబద్ధ స్థితి" ఇస్లామీయ ధర్మశాస్త్రం షరియత్ ప్రకారం, ప్రధానంగా ఐదు ధర్మాదేశాలు ఉన్నాయి.<br>1) తప్పని సరిగా చేయవలసినవి, ప్రతిదినపు ఐదు నమాజులు, రమదాన్ ఉపవాసాలు - వాజిబ్ الواجب<br>2) తప్పనిసరి కానప్పటికీ, ప్రోత్సహించబడిన పనులు, అదనపు సున్నత్ నమాజలు - ముస్తహబ్ المستحب<br>3) పూర్తిగా నిషేధించబడినవి, వడ్డీ - ముహర్రమ్ المحرم<br>4) నిషిద్ధం కానప్పటికీ అయిష్టమైనవి, నమాజుకు |

ముందు పచ్చి ఉల్లిపాయ తినటం నిరుత్సాహ పరచబడినది,- మక్రూహ్ المكروه
5) ధర్మ సమ్మతమైనవి, అనుమతించబడినవి, నిషిద్ధం కానివన్నీ - హలాల్ الحلال

**అహ్ జాబ్ الأحزاب** సమైఖ్యమైనవారు. ఖురైష్ వంశ సత్యతిరస్కారులు, మదీనాలోని యూదులు మరియు అనేక అరబ్ తెగలు సమైఖ్యమై, కలసికట్టుగా మదీనాలోని ముస్లిం లపై దాడి చేసారు. ఇది అహ్ జాబ్ గా ప్రసిద్ధి చెందినది. ఆ పెద్ద సైన్యం, తీవ్రనష్టానికి గురై మరలి పోవసివచ్చినది.

**ఆఽషూరాఅ العاشوراء** ఇస్లామీయ కాలెండరులోని మొదటి నెల, ముహర్రం లోని పదవ తేదీ.

**ఆఽద్ عاد** ప్రవక్త నూహ్(నోవా) తర్వాత నివసించిన ఒక ప్రాచీన జాతి. ఆ జాతి సకలసంపదలతో విర్రవీగుతూ, వాటిని ప్రసాదించిన అల్లాహ్ కే అవిధేయత చూపినది. అందువలన అల్లాహ్ దానిని ఒక భయంకరమైన తుఫాను ద్వారా నాశనం చేసినాడు.

**ఆమీన్ آمين** ఓ అల్లాహ్! మా ప్రార్థనలను స్వీకరించుము.

**ఆలిమ్ العالم** పండితుడు, ఇస్లామీయ ధర్మజ్ఞానం కలవాడు.

**అమ్..మ్మా బఆఽద్ أما بعد** ఆ తర్వాత. ఇది సాధారణంగా ఉపన్యాసకులు ప్రారంభంలో వాడే సంబోధక పదం.

**ఆయతుల్ కుర్సీ آية الكرسي** ఖుర్ఆన్ 2వ అధ్యాయం అల్ బఖర(ఆవు)లోని 255 వ ఆయత్, కేవలం అల్లాహ్ కే చెందిన ప్రత్యేక సుగుణాలను వివరిస్తున్నది. ఖుర్ఆన్ లోని అత్యుత్తమ ప్రవచనం.

**ఆయాత్ الآيات** సూచనలు, చిహ్నాలు, ఋజువులు, సాక్ష్యాలు, వచనాలు, ఆదేశాలు, అవతరణలు మొదలైనవి.

**ఇఖామతుస్సలాహ్ إقامة الصلاة**

సలాహ్(నమాజు) స్థాపించటం. దీనిని చాలా మంది ముస్లింలు సరిగ్గా అర్థం చేసుకోలేక, నమాజు ఆచరించమనే ఆదేశంగా భావిస్తారు. దీని అసలు అర్థం ఏమిటంటే - 1) రోజూ నిర్ణీత సమయాలలో ప్రతి ముస్లిం ఐదుసార్లు, తప్పనిసరిగా నమాజు చేయాలని ఆజ్ఞాపించబడినది. ముస్లిం హదీథ్ గ్రంథంలోని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీథ్ ప్రకారం - 7వ సంవత్సరానికి చేరిన తర్వాత పిల్లలకు నమాజు చేయమని ఆజ్ఞాపించ వలెను. పదేళ్ళ వయస్సుకు చేరగానే నమాజు చేయకపోతే శిక్షించమని ఆజ్ఞాపించబడినది. తమ పరిపాలనలోని ప్రజలు (ప్రాంతం, తెగ, కుటుంబం) నమాజు చేయనట్లయితే, వారి నాయకులు, పరిపాలకులు తీర్పుదినాన తమ ప్రజల నమాజు గురించి బాధ్యత వహించవలసి ఉంటుంది. 2) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరించిన విధంగానే పూర్తి నియమనిబంధనలతో నమాజు ఆచరించటం. సహీహ్ బుఖారీ 9వ హదీథ్ గ్రంథంలో నమోదు చేయబడిన 352వ హదీథ్ లో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా బోధించారు - " మీరు నన్ను ఎలా నమాజు చేస్తుండగా చూసారో, మీరు కూడా అదే విధంగా నమాజు చేయండి." ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజు విధానం -సహీహ్ బుఖారీ 1వ గ్రంథంలోని 702, 703, 704, 723, 786, 787 హదీథ్ లు.

**ఇఖామహ్ الإقامة**

సలాహ్(నమాజు) ప్రారంభమవుతుందనే విషయాన్ని తెలియజేసే ప్రకటన. దీనిలోని వచనాలు కూడా అదాన్ లోని వచనాలే, కాకపోతే ఇక్కడ ప్రతి వచనం రెండు సార్లు పలికే బదులు, ఒకేసారి పలుక బడుతుంది, ఒక్క చివరి వచనమైన అల్లాహు అక్బర్ తప్ప. హయ్...య్యా..అఁలల్ ఫలా...హ్

తర్వాత రెండు సార్లు ఖద్ ఖామతిస్సలాహ్ అని పలకాలి. ఈ ప్రకటన చేసిన వెనువెంటనే నమాజు ప్రారంభమవుతుంది.

ఇజార్ الإزار నడుం క్రింది శరీరపు భాగాన్ని కప్పి ఉంచే వస్త్రం.

ఇతికాఫ్ الاعتكاف కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించే సంకల్పంతో మస్జిద్ లో గడిపే ఏకాంతవాసం. ఆ సమయంలో వారు తమ భార్యలతో సంభోగం చేయరాదు, కాలకృత్యాలు తీర్చుకోవటానికి లేక మృతుని జనాజా నమాజులో పాల్గొనటానికి అవసరమయ్యే కొద్దిపాటి సమయం తప్ప మస్జిద్ ను వీడకూడదు.

ఇధ్ఖిర్ الإذخر లోహాలను కరిగించటానికి వాడే ఒక రకమైన గడ్డి. ఈ గడ్డినే ఇంటి పైకప్పుల పై మరియు నేలపై పరుస్తారు. ఇంకా దీనిని సమాధులపై పరచటానికి కూడా వాడతారు.

ఇద్దహ్ العدة విడాకులు పొందిన లేదా విధవరాలైన మహిళలు అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం వేచి ఉండవలసిన కాలం. ఈ నిరీక్షణ కాలం పూర్తయిన తర్వాత ఆమె మరొకరిని పెళ్ళి చేసుకోవడానికి అర్హత పొందుతుంది. (ఖుర్ఆన్ 65వ అధ్యాయం)

ఇఫ్తార్ الإفطار సూర్యాస్తమయం అవగానే ఏవైనా ఆహారపానీయాల తో ఉపవాసాన్ని ముగించటం.

ఇమామ్ الإمام సామూహిక నమాజులో నాయకత్వం వహించే వ్యక్తి లేదా ముస్లిం పరిపాలకుడు.

ఇషాఅ العشاء రాత్రి నమాజు. సూర్యాస్తమయం అయిన దాదాపుగా ఒకటిన్నర గంటల తర్వాత నుండి దాదాపు మధ్య రాత్రి లోగా చేయవలసిన సలాహ్ - నమాజు.

ఇస్త్రబఖ్ استبرق కల్తీలేని స్వచ్ఛమైన, మందమైన దిబాజ్ - సిల్కు వస్త్రం.

**ఇస్తిఖారహ్ الإسخارة** ప్రత్యేకమైన నమాజు. దీనిలో రెండు రకాతులు ఉంటాయి. ఎవరైనా ఈ సలాహ్ ద్వారా, తను చేయబోయే ఏదేని విషయంలో, తనకు సరైన మార్గాన్ని చూపమని అల్లాహ్ ను వేడుకోవటానికే ఈ నమాజు ప్రత్యేకించబడినది. మరిన్ని వివరాలకు - సహీహ్ బుఖారీ రెండవ హదీథ్ గ్రంథంలోని 263వ హదీథ్, సహీహ్ బుఖారీ 8వ హదీథ్ గ్రంథంలోని 391 వ హదీథ్ ను, సహీహ్ బుఖారీ 9వ హదీథ్ గ్రంథంలోని 487 వ హదీథ్ చూడవలెను.

**ఇస్తిస్ఖాఅ الإستسقاء** అనావృష్టి సమయంలో వర్షం కోసం అల్లాహ్ ను వేడుకోవటానికి ఆచరించే రెండు రకాతుల ప్రత్యేక నమాజు.

**ఇస్తిహాదహ్ الإستحاضة** స్త్రీలలో సాధారణ నెలసరి బహిష్టులు కాక, మధ్య మధ్యలో వెలువడే రక్తస్రావం. మరిన్ని వివరాలకు - సహీహ్ బుఖారీ 1వ హదీథ్ గ్రంథంలోని 303 వ హదీథ్ చూడండి.

**ఇహ్తిబాఅ الإحتباء** ఒక ప్రత్యేక భంగిమలో కూర్చోవటం. తన చేతులను, తన కాళ్ళ చుట్టూ చుట్టి, తుంటి (హిప్స్) పై కూర్చోవటం.

**ఇహ్దాద్ الإحداد** మరణించిన భర్త కోసం దు:ఖించటం.

**ఇహ్రామ్ الإحرام** ఇదొక పవిత్రమైన, పరిశుద్ధ స్థితి. సాధారణ స్థితిలో అనుమతింపబడిన కొన్ని పనులు ఈ స్థితిలో ప్రత్యేకంగా నిషిద్ధమగును. ఉమ్రా/హజ్ విధులు కేవలం ఈ స్థితిలోనే ఆచరించబడును. వీలయితే స్నానం చేసి, మీఖాత్ వద్ద లేక మీఖాత్ కంటే ముందు ఇహ్రామ్ దుస్తులు ధరించవలెను. మగవారు కుట్టుపని ఏమాత్రం లేని రెండు వస్త్రాలను మాత్రమే ధరించవలెను. 1) నడుంకు కట్టుకునే వస్త్రాన్ని

"ఇజార్" అంటారు. 2) శరీరపు పై భాగాన్ని కప్పుకునే వస్త్రాన్ని "రిదా" అంటారు. స్త్రీలకు ఇహ్రామ్ కోసం ప్రత్యేకమైన దుస్తులేవి లేవు. వారు తాము మామూలుగా ధరించే శుభ్రమైన దుస్తులతోనే ఇహ్రామ్ సంకల్పం చేసుకోవలెను. వారు తెల్లటి దుస్తులు మాత్రమే ధరించాలనే నియమమేదీ లేదు. ఎవరైనా ఈ స్థితిలోనికి ప్రవేశించేటప్పుడు ముందుగా, ఉమ్రా/హజ్ సంకల్పాన్ని మనస్పూర్తిగా, బహిరంగంగా ఉచ్ఛరించవలెను. ఆ తర్వాత తల్బియా ఉచ్ఛరించవలెను.

**ఇహ్సాన్**
**الإحسان**

అత్యున్నతమైన చిత్తశుద్ధి. అత్యంత చిత్తశుద్ధితో మంచి పనులు మరియు ఆరాధనలు ఆచరించడం. పరిపూర్ణత అనగా ఏదైనా మంచి పని లేదా ఆరాధన చేస్తున్నప్పుడు, మీరు అల్లాహ్ ను చూస్తూ చేస్తున్నామని భావించవలెను. ఒకవేళ అలాంటి స్థితిని, భావాలను పొందలేకపోతే, అల్లాహ్ మిమ్మల్ని చూస్తున్నాడని భావిస్తూ ఆచరించవలెను. దీనినే ఇహ్సాన్ అంటారు. ప్రతి రోజు 24 గంటలలో చేసే ప్రతి పనీ కేవలం అల్లాహ్ కోసమే చేయవలెను.

**ఈదుల్ అధ్హా**
**عيد الأضحى**

ఇది ఇస్లామీయ క్యాలెండరులోని 12వ నెల దుల్ హిజ్జ లోని 10వ తేదీన ప్రారంభమై, నాలుగు రోజుల వరకు జరుపుకునే పండుగ.

**ఈదుల్ ఫిత్ర్**
**عيد الفطر**

ఇది ఇస్లామీయ క్యాలెండరులోని 10వ నెల షవ్వాల్ లోని మొదటి తేదీన ప్రారంభమై, మూడు రోజుల వరకు జరుపుకునే పండుగ. ఇది ఉపవాసాల నెల అయిన రమదాన్ మాసం పూర్తయిన మరుసటి రోజు వస్తుంది. ఫిత్ర్ అంటే ఉపవాసాల్ని ముగించటమని అర్థం. ముస్లింలు ఇస్లామీయ క్యాలెండరులోని 9వ

నెల రమదాన్ లో, పూర్తి నెల ఉపవాసాలు పాటించి, షవ్వాల్ చంద్రుడు కనబడగానే, ఉపవాసాలను ఆపుతారు. తర్వాత రోజున పండుగ జరుపు కుంటారు.

**ఈమాన్ الإيمان** అల్లాహ్ పై ప్రగాఢ విశ్వాసం - మనసా, వాచా, కర్మా అల్లాహ్ పై దృఢమైన నమ్మకం కలిగి ఉండటం.

**ఈనహ్ العينة** ఒక రకమైన వ్యాపార వ్యవహారం (లావాదేవీ). ఎవరైనా అప్పు అడిగినప్పుడు, తిన్నగా ధన రూపంలో అప్పు ఇవ్వటానికి నిరాకరించి, ఏదైనా వస్తువును దాని అసలు ధర కంటే అధికంగా అతడికి అమ్మి, మరల కొంతకాలం తర్వాత అదే వస్తువును అప్పు అడిగిన దానికి సమానమైనంత తక్కువ ధరకు అతడి నుండే తిరిగి కొనటం. ఈ విధంగా అతడికి పరోక్షంగా అప్పు ఇవ్వటం అన్నమాట. ముస్లింల అపకీర్తికి, పరాభవానికి ఇలాంటి మోసం, దగా, వంచన, వంటి విషయాలు మరియు అల్లాహ్ మార్గంలో శ్రమించక పోవటమే కారణాలు.

**ఈలాఅ الإيلاء** తన భార్యను ఒక నిర్ణీత కాలం వరకు ముట్టుకోనని భర్త చేసిన శపథం.

**ఈలియాఅ ايلياء** జెరుసలెం

**ఉమ్రహ్ العمرة** మక్కా యాత్రలో కాబా చుట్టూ తిరగటం, సఫా మర్వాల మధ్య సయీ చేయుటం, తలవెంట్రుకలు తీయుటం లేదా కత్తిరించటం. దీనిని "చిన్న హజ్" అని కూడా అంటారు.

**ఉర్ఫుత్ العرفط** మగాఫీర్ ఉత్పత్తి చేసే చెట్టు.

| | |
|---|---|
| ఉ(్రష్ العشر | పంటలోనుండి 1/10వ భాగాన్ని తప్పని సరి విధిదానంగా అల్లాహ్ ఆజ్ఞలననుసరించి, బీద ప్రజలలో పంచిపెట్టడం |
| ఉహద్ أحد | మదీనాలోని సుప్రసిద్ధ పర్వతం. ఇస్లామీయ చరిత్ర లోని ఒక మహాయుద్ధం ఈ పర్వత పాదాల చెంతనే జరిగింది. ఈ యుద్ధాన్ని ఉహద్ యుద్ధం అంటారు. |
| ఔరహ్ العورة | ఇతరులకు చూపటం నిషేధించబడిన శరీర భాగాలు. వీటిని దుస్తులతో తప్పని సరిగా కప్పి ఉంచవలెను. |
| ఔసుఖ్ أوسق | వసఖ్ కు బహువచనం. ఇది ఒక కొలమానం. దీని కొలత 60 సాఅ = కొంచెం అటూ ఇటూగా, దాదాపు 135 కిలోలు. |
| కత్మ్ الكتم | వెంట్రుకలను అద్దకం చేయటం కోసం వాడే మొక్క. |
| కన్జ్ الكنز | జకాత్ చెల్లించకుండా జమ చేయబడిన మొత్తం బంగారం, వెండి, ధనం, సంపద. |
| కఫ్ఫారహ్ الكفارة | ఇస్లాం లో నిషేధింపబడిన పాపపు పని చేసినందుకు బదులుగా చెల్లించే ప్రాయశ్చిత పాపపరిహారం. |
| కఫాలహ్ الكفا لة | అప్పు ఇచ్చిన వారికి, అప్పు తీసుకున్న వారి తరుపున, నిర్ణీత కాలంలో అప్పు తిరిగి చెల్లించేటట్లు లేదా జరిమానా ఇచ్చేటట్లు లేదా శిక్ష కు తయారుగా ఉండేటట్లు హామీగా మధ్యవర్తి చేసే వాగ్దానం. |
| కాఫిర్ الكافر | బహువచనం - కుఫ్ఫార్. ఏకైక ఆరాధ్యుడైన అల్లాహ్ ను, ఆయన దివ్యసందేశం తెచ్చిన ప్రవక్తలు, సందేశహరులను, దివ్యగ్రంథాలను, పునరుత్థాన దినాన్ని మరియు ఖదర్ ను (తన జీవితంలో సంభవించబోయే మంచి చెడులను అల్లాహ్ ముందుగానే లిఖించినాడు - అనే వాస్తవాన్ని) విశ్వసించని అవిశ్వాసులు. |

**కాబా,**
**الكعبة**
మక్కాలోని మస్జిద్ అల్ హరాం ప్రాంతంలో ఉన్న చతురస్రాకారపు దివ్యమైన, పవిత్ర కట్టడం. ముస్లింలు ప్రపంచంలో ఏ మారుమూల ప్రాంతంలో ఉన్నా సరే, ఇటు దిక్కుకే తిరిగి నమాజ్ చేస్తారు.

**కున్యహ్**
**الكنية**
ఎవరైనా ఒక వ్యక్తికి ఇవ్వబడే 'ఓ ఫలానా ఆయన తండ్రి' అనే అదనపు పేరు, లేదా ఒక మహిళకు ఇవ్వబడే 'ఓ ఫలానా వారి తల్లి' అనే అదనపు పేరు. ఇలా స్వంత పేర్లను వదిలి వారి పిల్లల తల్లిదండ్రులుగా పిలవబడటం అనేది సాధారణంగా అరబ్ ప్రాంతాలలో కనబడే ఒక ప్రత్యేక సంప్రదాయం.

**కుఫ్ర్**
**الكفر**
ఇస్లామీయ విశ్వాసపు మూలస్థంభాలలో దేనినైనా విశ్వసించకపోవటం, నమ్మకపోవటం. విశ్వాసపు మూల స్థంభాలు ఆరు. అవి

1) ఏకైక ఆరాధ్యుడైన అల్లాహ్ ను విశ్వసించటం
2) దైవదూతలను విశ్వసించటం.
3) దైవగ్రంథాలను విశ్వసించటం.
4) దైవప్రవక్తలను విశ్వసించటం
5) పునరుత్థాన దినాన్ని విశ్వసించటం మరియు
6) ఖదర్ - తన జీవితంలో సంభవించబోయే మంచి చెడులను అల్లాహ్ ముందుగానే లిఖించినాడు - అనే వాస్తవాన్ని విశ్వసించటం.

**కుసూఫ్**
**الكسوف**
సూర్యగ్రహణం.

**కుహ్ల్**
**الكحل**
కంటికి సుర్మా antimony eye powder

**కూఫహ్**
**الكوفة**
ఇరాఖ్ దేశంలోని ఒక పట్టణం.

| | |
|---|---|
| ఖజీర్, ఖజీరాహ్ الخزير، الخزيرة | బార్లీ పిండి, మాంసం పులుసు, కొవ్వు మొదలైన వాటితో తయారు చేసిన ప్రత్యేక వంటకం. |
| ఖమీశహ్ الخميصة | చిహ్నాలున్న ఒక చతురస్రాకారపు నల్లటి ఉలెన్ దుప్పటి. |
| ఖమ్ర్ الخمر | ద్రాక్ష సారాయి, మద్యసారా, మత్తుద్రవం మొదలైనవి. |
| ఖరాజ్ الخراج | పంటపై విధించబడిన జకాత్ (విధిదానం) - 1/10 వ వంతు లేక 1/20 వ వంతు. |
| ఖర్న్ అల్ మనాజిల్ قرن المنازل | ఉమ్రా లేక హజ్ చేసే సంకల్పంతో, నజ్ద్ (ప్రస్తుత రియాద్) దిశ నుండి మక్కా వైపుకు ప్రయాణించే వారు తమ ఇహ్రామ్ స్థితిలో ప్రవేశించటానికి నిర్ణయించబడిన మక్కా పవిత్ర నగరపు సరిహద్దు ప్రదేశం. |
| ఖలీఫాహ్ الخليفة | ఖలీఫ లేక తర్వాత వచ్చిన పరిపాలకుడు లేక ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత వచ్చిన ఇస్లామీయ సామ్రాజ్యపు మొదటి నలుగురు ముస్లిం సమాజపు ఉత్తమ నాయకులు. |
| ఖలీల్ الخليل | మనస్ఫూర్తిగా, హృదయపూర్వకంగా ఇతర స్నేహితుల కంటే అత్యంత అధికంగా ఇష్టపడే వాడు. |
| ఖతీఫహ్ القطيفة | మందంగా ఉండే మెత్తని వస్త్రం. |
| ఖత్తాత్ القتات | ఇతరులకు హాని కలిగించే ఉద్దేశ్యంతో మరియు పరస్పర శత్రుత్వం పెంచే ఆలోచనలతో ఒకరి విషయాలు మరొకరికి అందజేసే వ్యక్తి. సహీహ్ బుఖారీ 8వ గ్రంథంలోని 82వ హదీథ్. |

**ఖదర్ القدر** అల్లాహ్ మన జీవితంలో జరగబోయే ప్రతి విషయాన్ని ముందుగానే నిర్ణయించినాడు అనే వాస్తవాన్ని అరబీ భాషలో ఖదర్ అంటారు.

**ఖమ్సహ్ الخمسة** అబు దావూద్, నిసాయి, థిర్మిథి, ఇబ్నె మాజాహ్ & అహ్మద్ అనే ఐదుగురు హదీథ్ సంకలన కర్తలు.

**ఖలీబ్ القليب** ఒక బావి

**ఖశబ్ القصب** బంగారంతో, ముత్యాలతో మరియు ఇతర విలువైన పగడాలతో అలంకరించిన పైపులు.

**ఖాదీ القاضي** ఒక ఇస్లామీయ ధర్మశాసనపు న్యాయాధిపతి.

**ఖారిన్ القارن** హజ్ చేసే విధానాలలో ఒకటైన హజ్ అల్ ఖిరాన్ ప్రకారం హజ్ యాత్ర చేసే వ్యక్తిని ఖారిన్ అంటారు.

**ఖారీఅ القاريئ** ముందుతరం ఇస్లామీయ పండితులను ఖుర్రా అంటారు. వీరు ఇస్లామీయ ధర్మ బోధకులుగా ఉండేవారు. ఇది ఖారీ అనే పదానికి బహువచనం. ఖుర్ఆన్ పఠన నియమాలను అనుసరించి ఖుర్ఆన్ గ్రంథాన్ని ఉత్తమంగా పఠించే వారిని కూడా ఖారీ అంటారు.

**ఖింతార్ القنطار** గోధుమలు, బార్లీ, మొక్కజొన్న, వోటు బియ్యం మొదలైన ఆహారధాన్యాలు కొలిచే తూకం.

**ఖిథామ్ القثام** చెట్లకు పట్టే ఒక రకమైన తెగులు - దీని వలన పండటానికి ముందే పళ్ళుఫలాలు రాలిపోవటం.

**ఖిబ్లహ్ القبلة** ప్రపంచంలో ఏ మారుమూల ఉన్న ముస్లింలైనా నమాజు చేసేటప్పుడు తిరిగే మక్కాలోని కాబా గృహపు దిక్కు.

**ఖియామ్ القيام** సలాహ్ (నమాజు)లోని నిలబడే భాగం.

**ఖియాస్ القياس** ఇస్లామీయ ధర్మశాస్త్రవేత్తలు, పండితులు ఇచ్చిన తీర్పులు. ఇవి క్రింది వాటి ఆధారంగా ఇవ్వబడతాయి. - 1) ఖుర్ఆన్ గ్రంథంలోని పవిత్ర ఆయత్ లు 2)ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సున్నత్ లు - ఉపదేశాలు. 3) ఏకగ్రీవంగా అందరూ సమ్మతించిన ముజ్తాహిదూన్ యొక్క తీర్పు. 4) ఖియాస్ - ఎదురైన సమస్యకు పోలిక ఉన్న ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన కాలంలోని సమస్యను పరిశోధించి, ఆయన ఇచ్చిన తీర్పును అనుసరిస్తూ, ముజ్తాహిదూన్ ఇచ్చే ఇస్లామీయ ధర్మశాస్త్రి తీర్పు. ఏదైనా సమస్యకు పరిష్కారం పైన తెలిపిన మొదటి మూడు విధానాలలో లభించక పోతేనే, ఖియాస్ పద్ధతిని అనుసరిస్తారు.

**ఖిశాశ్ القصاص** తగిలిన గాయాలకు దండనగా, శాస్తిగా, శిక్షగా ప్రతీకారం చెల్లించే ఇస్లామీయ ధర్మ శాస్త్రి నియమాలు.

**ఖిస్సీ القسي** సిల్కుతో కూడిన ఒక రకమైన వస్త్రం. ఈజిప్టు దేశంలోని ఖిస్ అనబడే ప్రాంతంలో తయారైన వస్త్రాన్ని కొందరు ప్రత్యేకంగా ఖిస్ అంటారు.

**ఖీరాత్ القيراط** ఒక ప్రత్యేక మైన తూకం - ఒకొక్కప్పుడు మదీనా పట్టణానికి దగ్గరలోని ఉహద్ అనే పర్వతం యొక్క బరువుకు సరితూగేటంతటి బరువును ఖిరాత్ అంటారు.

**ఖిమార్ الخمار** మహిళల మెడ మరియు తలను కప్పి ఉంచే వస్త్రం.

**ఖిలాఫ الخلافة** ఉత్తరాధికారం, ఇస్లామీయ నాయకత్వం.

**ఖీల్ వ ఖాల్ قيل وقال** పాపిష్టి, అనవసరమైన పలుకులు - చాడీలు చెప్పటం, దూషించటం.

| | |
|---|---|
| ఖుజాఅహ్ الخزاعة | బను ఖుజాఅహ్ అనే అరబ్ జాతి. |
| ఖుత్బహ్ الخطبة | ధర్మోపదేశం (ధర్మ ప్రసంగం). |
| ఖుత్బతున్నికాహ خطبة النكاح | వివాహ ఒడంబడిక పూర్తిచేసేటప్పుడు ఇచ్చే ప్రసంగం. |
| ఖునూత్ القنوت | నమాజులోని ఒక ప్రార్థన. |
| ఖుఫ్ఫ్ الخف | చర్మపు మేజోళ్ళు. |
| ఖుబాఅ قباء | మదీనా పట్టణానికి సరిహద్దులలో ఉన్న ఒక ప్రదేశం. ఇక్కడ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మొట్టమొదటి మస్జిద్ నిర్మించారు. ఈ ప్రాంతపు పేరును అనుసరించి అది ఖుబా మస్జిద్ పేరుతో ప్రఖ్యాతి గాంచినది. ఈ మస్జిద్ ఎవరైనా రెండు రకాతుల సలాహ్ - నమాజు చేస్తే ఉమ్రా చేసినంత పుణ్యం లభిస్తుందని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన హదీథ్ లలో ఉపదేశించారు. |
| ఖుముస్ الخمس | అల్లాహ్ కోసం ప్రత్యేకించబడే 5వ వంతు సమరసొత్తు. (ఖుర్ఆన్ 8వ అధ్యాయం 41 వ వచనం) |
| ఖుమ్ ఖుమ్ قمقم | మొనలాంటి ముందుభాగం ఉన్న పడవ |
| ఖుమ్రహ్ الخمرة | సలాహ్ (నమాజు) లోని సాష్టాంగం చేసే సమయంలో ముఖం మరియు చేతులు ఆన్చటానికి వీలుగా నేలపై పరిచే ఒక చిన్న తివాచీ లేదా చాప. |

**ఖురైషీ**
**القريشي**
అరబ్ ప్రాంతం పై తిరుగులేని ఆధిపత్యం చెలాయించిన ప్రఖ్యాత ఖురైషీయుల వంశానికి చెందిన వ్యక్తి.

**ఖురైష్**
**القريش**
ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలానికి ముందు, అరేబియా ప్రాంతంలో ప్రసిద్ధి గాంచిన ప్రఖ్యాత తెగలలోని ఒక ముఖ్యమైన తెగ. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇదే తెగలోని వారు. ఇస్లాం ధర్మానికి పూర్వం మరియు తర్వాత కూడా, ఈ తెగ ఆధ్యాత్మికంగా మరియు ఆర్థికంగా శక్తివంతమైనదిగా ఈ ప్రాంతాన్ని ప్రభావితం చేస్తూ, మిగిలిన తెగలకు నాయకత్వం వహించినది.

**ఖులఅ**
**الخلع**
పరిహారం చెల్లించి లేదా తనకు ఇచ్చిన వరకట్నాన్ని వాపసు చేసి భర్త నుండి స్వంత ఇష్టానుసారం భార్య తీసుకునే విడాకులు.

**ఖుషూఅ**
**الخشوع**
అల్లాహ్ ముందు అణుకువ, వినయం, వినమ్రం గా తలవంచటం.

**ఖుసూఫ్**
**الخسوف**
చంద్రగ్రహణం

**ఖైబర్**
**خيبر**
ఎడారిలో నీరు దొరికే మరియు ఖర్జూరపు చెట్లు పెరిగే ఒక ఊరి పేరు. ఇది మదీనా పట్టణం నుండి దాదాపుగా 100 కి.మీ. దూరంలో ఉన్నది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఇక్కడ బను నదీర్ అనే యూదుల తెగ నివాసం ఉండేది. 5వ హిజ్రీ సంవత్సరం లో ముస్లింలు ఈ ప్రాంతాన్ని జయించారు.

**ఖవారిజ్**
**الخوارج**
ఇస్లాం ధర్మంతో విభేధించి మరియు ఇతర ముస్లింలతో విరోధించిన వారు.

**గజ్వహ్ الغزوة** యుద్ధం, బహువచనం - గజవాత్. అల్లాహ్ ఆజ్ఞల అనుసారం, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పెద్ద సైన్యానికి నాయకత్వం వహిస్తూ, స్వయంగా తను కూడా పాల్గొన్న పవిత్ర యుద్ధం లేక పోరాటం.

**గజ్వతుల్ ఖన్దఖ్ غزوة الخندق** కందక యుద్ధం. ఇది తొలి ముస్లింలకు మరియు బహుదైవారాధకులకు మధ్య జరిగిన యుద్ధం. శత్రువులు లోపలికి చొచ్చుకుని రాకుండా, వారి మార్గాన్ని నిరోధించ టానికి ముస్లింలు మదీనా పట్టణానికి చుట్టూ ఒక కందకాన్ని (అగడ్త, లోతైన వెడల్పుగా ఉండే గొయ్యి) త్రవ్వారు.

**గాజీ الغازي** ఇస్లామీయ ధర్మ యుద్ధంలో పాల్గొని తిరిగి వచ్చిన ముస్లిం యోద్ధుడు.

**గురాఫ్ الغرف** ప్రత్యేక నివాసములు.

**గుర్రుల్ ముహజ్జలున్ الغر المحجلون** ఇది పునరుత్థాన దినమున ముస్లింలకు ఇవ్వబడే ఒక ప్రత్యేక పేరు. వీరి ప్రత్యేకత - ఇస్లామీయ పద్ధతిలో ప్రతి రోజూ కాలకృత్యాలు తీర్చుకోవటానికి (వదూ చేయుటానికి) నీటితో కడిగిన వారి శరీర భాగాలు పునరుత్థాన దినమున తళ తళ మెరుస్తూ, సులభంగా గుర్తింపబడతారు.

**గులూల్ الغلول** సమరసొత్తును పంపిణీ చేయక ముందే దొంగిలించటం.

**గుసుల్ الغسل** గుసుల్ అంటే ఇస్లామీయ ధర్మం ప్రకారం చేసే స్నానం. ఉదాహరణకు సంభోగం చేసిన భార్యా భర్తలు, వీర్యస్ఖలనం జరిగిన తర్వాత, బహిష్టు తర్వాత, పురుడు తర్వాత. ఇంకా మరికొన్ని సందర్భాలలో ఇది తప్పనిసరి. ఈ ఖుర్ఆన్ లో స్నానమాచరించడం అనే పదం ఎక్కడ వచ్చినా అది గుసుల్ అనబడే ఈ ప్రత్యేక స్నానానికే వర్తిస్తుంది.

**గైరహ్ الغيرة** ఇది చాలా విస్తృతమైన అర్థం గల పదం. స్త్రీలకు సంబంధించి- ఈర్ష్యాసూయాలు, గౌరవాభిమానాలకు ఎవరైనా భంగం కలిగించినప్పుడు లేదా సవాలు చేసినప్పుడు వచ్చే తీవ్రమైన కోపావేశాల ఫీలింగ్ (అనుభూతి).

**జిహార్ الظهار** "నా తల్లి నాకు ధర్మ విరుద్ధమైనట్లే, నీవు కూడా నాకు లైంగిక సంభోగం కోసం ధర్మ విరుద్ధమైనావు" అని ఎవరైనా తన భార్యకు చెప్పటం.

**జకాత్ الزكاة** ప్రతీ చాంద్రమాన సంవత్సరం, సంపద మరియు జకాత్ - తప్పనిసరి విధిదానపు పరిధిలోని ఇతర ఆస్థుల నుండి నిర్ధిష్ట భాగాన్ని నిరుపేదలకు చెల్లించుట. జకాత్ చెల్లించటం ఇస్లాం మౌళిక సూత్రాలలో, మూలస్థంభాలలో ఒకటి కావటం వలన ఇది ప్రతి ముస్లిం పై తప్పనిసరి అయినది. ఇది సమాజం లో సాంఘిక న్యాయం, అభివృద్ధి మరియు రక్షణ స్థాపించటానికి ఏర్పరచ బడిన ఒక గొప్ప ఆర్ధిక మాధ్యమం.

**జనాదిఖహ్ الزنادقة** నాస్తికులు.

**జుహ్ర్ الظهر** మిట్ట మధ్యాహ్నం-పట్టపగలు చేసే నమాజ్ - సలాహ్

**జకాతుల్ ఫిత్ర్ الفطر زكاة** ఈదుల్ ఫిత్ర్ నమాజు కు ముందు తప్పనిసరిగా చేయవలసిన సదఖా - దానం. సహీహ్ అల్ బుఖారీ, 2 వ సంకలనం, జకాత్ పుస్తకం.

**జదఅహ్ الجذعة** నాలుగు సంవత్సరాల వయస్సున్న ఆడ ఒంటె.

**జనాజహ్ الجنازة** మృతుని అంత్యక్రియలు. బహువచనం జనాఇజ్.

**జనాబహ్ الجنابة** భార్యాభర్తల మధ్య లైంగిక సంభోగం లేదా ఏదైనా కారణం వలన వీర్యస్ఖలనం జరిగిన తర్వాతి అపరిశుద్ధ స్థితి. అటువంటి స్థితిలో ఉన్నవారు తప్పని సరిగా ఇస్లామీయ పద్ధతిలో గుసుల్ - స్నానం చేయవలెను. ఒకవేళ గుసుల్ - స్నానం చేయలేని పక్షంలో తయమ్మం (శుభ్రంగా ఉన్న దుమ్ము, ధూళితో ఇస్లామీయ పద్ధతిలో పరిశుభ్ర పరచు కోవటం) చేయ వలెను.

**జన్నహ్ الجنة** స్వర్గం.

**జమ్ జమ్ زمزم** మక్కాలోని పవిత్రమైన మహాద్భుత బావి. రోజూ లక్షల కొద్దీ ప్రజలు త్రాగినా తరగని పవిత్ర జలధార

**జమ్రతుల్ అఖ్బహ్ جمرة العقبة** మీనా ప్రాంతంలోని మూడు చిన్న చిన్న రాతి స్థంభాలలో, మక్కా నుండి మీనా వచ్చేటప్పుడు ఉన్న మొదటి స్థంభం

**జమ్రాహ్ الجمرة** ప్రహరి గోడలు చుట్టుముట్టి ఉన్న ఒక చిన్న రాతి స్థంభం. మీనా ప్రాంతంలో మూడు జమరాహ్ లు ఉన్నాయి. హజ్ యాత్రలోని ఒక ధర్మాజ్ఞ ప్రకారం, ఈ మూడు జమరాహ్ లపై (రాతి స్థంభాలపై) నాలుగు రోజుల పాటు చిన్న చిన్న గులకరాళ్ళు విసర బడతాయి. ప్రజల సౌకర్యార్థం, స్థంభం ఆకారంలో ఉండిన వీటిని, ఒక గోడ ఆకారంలో మార్చారు.

**జర్నబ్ زرنب** సువాసన కలిగి యుండే ఓ రకమైన గడ్డి.

**జలసతుల్ ఇస్తిరాహ جلسة الإستراحة** సజ్దా (సాష్టాంగం) నుండి లేచిన తర్వాత ఇంకో రకాతు కోసం నిలుచునే ముందు కొంచెం సేపు కూర్చోవటం.

**జహన్నమ్ جهنم** నరకాగ్ని.

| | |
|---|---|
| జమఅ<br>الجمع | ముజ్దలిఫాహ్, మక్కా సరిహద్దుల్లో ఉన్న ప్రసిద్ధ ప్రాంతం. |
| జాహిలియహ్<br>الجاهلية | 1) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తగా ప్రకటింపబడక ముందటి అంటే ఇస్లాం కు పూర్వపు అజ్ఞానపు కాలం.<br>2) ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తగా ప్రకటింపబడక పూర్వం నుండి వంశపారంపర్యంగా వస్తున్న అజ్ఞానపు ఆచారాలు లేదా ఇస్లాం ధర్మ విరుద్ధపు కల్పితాచారాలు. |
| జిఅరానహ్<br>الجعرانة | ఇది మక్కా పట్టణానికి కొన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రదేశం. హునైన్ యుద్ధం తర్వాత లభించిన సమర సొత్తును ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇక్కడ పంచి పెట్టారు. అక్కడి నుండే ఆయన ఉమ్రా చేయటం కోసం ఇహ్రాం పరిశుద్ధ స్థితి లోనికి ప్రవేశించారు. |
| జిజియహ్<br>الجزية | ఇస్లామీయ పరిపాలనలో ముస్లిమేతరులపై విధింపబడే సంరక్షణ పన్ను. దీని వలన తమ రాజ్యంలో నివసిస్తున్న ముస్లిమేతరుల రక్షణ బాధ్యత ఆ ప్రభుత్వం పై తప్పని సరి అయిపోతుంది. - సహీహ్ బుఖారీ 4వ హదీథ్ గ్రంథంలోని 21వ అధ్యాయంలోని 384 నుండి 386 వరకు ఉన్న హదీథ్ లు. |
| జిన్న్<br>الجن | అల్లాహ్ మానవుడిని మట్టితో సృష్టించినట్లుగా, దైవదూతలను కాంతితో సృష్టించినట్లుగా, పొగలేని తెల్లటి అగ్నితో జిన్నాతులనబడే ఒక ప్రత్యేక సృష్టిని కూడా సృష్టించాడు. |
| జిహాద్<br>الجهاد | అల్లాహ్ ఆజ్ఞల ప్రకారం, మంచిని వ్యాపింపచేయటానికి మరియు చెడును నిరోధించటానికి చేసే పవిత్ర ధర్మయుద్ధం లేదా అల్లాహ్ యొక్క దివ్య సందేశాన్ని ఉన్నత పరచటానికి చేసే ప్రతి |

ప్రయత్నం. జిహాద్ అనేది ఇస్లాం ధర్మంలోని ప్రధాన మూలసిద్ధాంతాలలో ఒకటి.ఖుర్ఆన్ 2-190

**జుహ్ఫహ్ الجحفة** సిరియా దేశం వైపున ఉన్న మీఖాత్ - మక్కా సరిహద్దు ప్రాంతం. సిరియా వైపు నుండి వచ్చే వారు ఇక్కడ ఇహ్రాం పరిశుద్ధ స్థితిలోనికి ప్రవేశించవలెను.

**జునుబ్ الجنب** సంభోగం చేసిన భార్యాభర్తల అపరిశుద్ధ స్థితి.

**జిమార్ الجمار** జమ్రాహ్ పదానికి బహువచనం.

**జుముఅహ్ الجمعة** శుక్రవారం.

**జుర్హుమ్ جرهم** అరబ్ ప్రాంతంలోని ఒక తెగ, జాతి.

**తాబిఈ التابعي** ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సహచరుల(సహాబాల) లో ఎవరినైనా కలిసినవాడు, సహాబాల అనుచరుడు.

**తబూక్ تبوك** మదీనా మునవ్వరకు ఉత్తరంగా 700కి.మీ దూరంలో ఉన్న ప్రసిద్ధ పట్టణం.

**తవాఫల్ ఇఫాదహ్ طواف الإفاضة** జిల్ హజ్ మాసపు 10వ రోజున హజ్ యాత్రికులు మీనా నుండి వచ్చి చేసే పవిత్ర కాబా గృహ ప్రదక్షిణ, ఈ ప్రదక్షిణ హజ్ యొక్క ముఖ్య విధులలో ఒకటి.

**తవాఫల్ వదాఅ طواف الوداع** హజ్ లేదా ఉమ్రా పూర్తి చేసి మక్కా నగరం నుంచి తమ తమ ప్రాంతాలకు తిరుగు ప్రయాణానికి ముందు చేసే ఆఖరు ప్రదక్షిణ.

**తాఇఫ్ الطئف** మక్కా సమీపంలో ఉన్న ప్రసిద్ధ పట్టణం.

**తక్బీరహ్ التكبيرة** అల్లాహు అక్బర్ - "అల్లాహ్ అత్యంత గొప్పవాడు" అని ఒకసారి పలకటం.

**తక్బీర్ التكبير** అల్లాహు అక్బర్-"అల్లాహ్ అత్యంత గొప్పవాడు" అని పలకటం

**తఖ్లీద్ التقليد** బుద్న్-బలిపశువు మెడలో వేసే రంగు రంగుల మాల

**తహ్నీక్ التحنيك** ఖర్జూరపు ముక్కను నమిలి, దాని రసాన్ని పసిబిడ్డ నోట్లో పెట్టి, బిడ్డ చెవిలో అదాన్ పలికే ఇస్లామీయ సాంప్రదాయం. (సహీహ్ బుఖారి హదీథ్ సంకలనం లోని అఖీఖ గ్రంథం).

**తనఈమ్ التنعيم** మక్కా నగరపు ఉత్తర ప్రాంతంలో హరమ్ సరిహద్దుల ఆవల ఉన్న ఒక ప్రాంతం, ఇక్కడున్నుంచే మక్కా నివాసులు ఉమ్రా కొరకు ఇహ్రాం పరిశుద్ధ స్థితిలోనికి ప్రవేశిస్తారు.

**తయమ్మమ్ التيمم** పరిశుభ్రమైన నేలపై చేతులు ఉంచి లేదా చిన్నగా తట్టి వాటిని ఒకదానిపై ఒకదానిని రుద్ది దుమ్ము ఊది ముఖం పై రుద్దుకోవటం. నీరు లభించని పక్షంలో, ఇది వుదూ మరియు గుసుల్ కు బదులుగా పరిగణించబడుతుంది.

**తయ్యిబహ్ طيبة** మదీనా నగరానికి గల పేర్లలోని ఒక పేరు.

**తర్జీఇ الترجيع** ముఅద్దిన్, అదాన్ లో రెండు సార్లు పలికే పదాలు.

**తరావీహ్ التراويح** రమదాన్ నెలలో రాత్రి ప్రార్థన (ఇషా నమాజు) తర్వాత ఆచరించే ఐచ్ఛిక, అదనపు నమాజులు. వీటిని ఏకాంతంగా గాని, సామూహికంగా గాని ఆచరించవచ్చు.

| | |
|---|---|
| **తలఖాఅ**<br>**الطلقاء** | మక్కా విజయం రోజున ఇస్లాం స్వీకరించిన వారు. |
| **తల్బీనహ్**<br>**التلبينة** | పిండి మరియు తేనెతో తయారు చేయబడే ఒక వంటకం. |
| **తల్బీయహ్**<br>**التلبية** | ఉమ్రా, హజ్ లలో ఎక్కువగా పలికే 'లబ్బైక్ అల్లాహుమ్మ లబ్బైక్' అనే పవిత్ర వచనాలు. అర్థం "హాజరయ్యాను ఓ అల్లాహ్! నీ పిలుపుకి హాజరయ్యాను" |
| **తవాఫ్**<br>**الطواف** | కాబా గృహ ప్రదక్షిణ |
| **తషహ్హుద్**<br>**التشهد** | ఖాయిదాలో - నమాజ్ లో కూర్చున్నప్పుడు చదివే దువా, "అత్తహ్యాతులిల్లాహి" నుంచి "వ అష్ హదు అన్న ముహమ్మదురసూలుల్లాహ్" వరకు. (సహీహ్ బుఖారి హదీథ్ గ్రంథం, 1వ పుస్తకం. హదీసు నంబర్. 794). మరియు "అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడు, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క ప్రవక్త" అని సాక్షమివ్వటం అని కూడా అర్థం ఉంది. |
| **తస్లీమ్**<br>**التسليم** | నమాజ్ పూర్తి అయిన తరువాత "అస్సలాము అలైకుమ్ వరహ్మతుల్లాహ్" అంటూ కుడి వైపు మరియు ఎడమ వైపునకు ముఖాన్ని తిప్పటం. |
| **తహజ్జుద్**<br>**التهجد** | రాత్రి ప్రార్థనా సమయం - ఇషా నమాజు తర్వాత నుండి ప్రాతః కాలపు ప్రార్థనా సమయం - ఫజర్ నమాజు ల మధ్య కాలంలో ఎప్పుడైనా సరే, ఆచరించే ఐచ్ఛిక నమాజులు . |
| **తాగూత్**<br>**الطاغوت** | తాగూత్ అనే పదానికి విస్తృతమైన అర్థాలు, భావాలు ఉన్నాయి. దీని అర్థం అసలు ఏకైక ఆరాధ్యుడిని వదిలి షైతాన్ను, భూతాలను, విగ్రహా |

లను, రాళ్ళురప్పలను, సూర్యచంద్ర నక్షత్రాలను, దైవదూతలను, పుణ్యపురుషులను మిథ్యాదైవాలుగా పూజించటం, ఆరాధించటం. ఉదా - ప్రవక్తలను తాగూత్ గా చేసుకొని హద్దుమీరి అనవసరంగా ఆరాధిస్తుంటారు. ఇంకా సాధువులను, రాజులను, నాయకులను, సమాధులను అనవసరంగా హద్దుమీరి అనుసరించటం/పూజించటం. [తఫ్సీర్ ఇబ్నె కతీర్ ఖుర్ఆన్ వివరణ గ్రంథం, పుస్తకం1, పేజి512; (B. 2:51)]

**తాబహ్ الطابة** మదీనా మునవ్వర యొక్క మరొక పేరు.

**తూర్ الطور** ఒక పర్వతం.

**తౌహీద్ التوحيد** తౌహీద్ అంటే అల్లాహ్ యొక్క ఏకత్వం. ఇది మూడు భాగాలు. (A)అల్లాహ్ ఒక్కడే ఏకైక ప్రభువు. తౌహీద్-అర్-రుబూబియత్. అల్లాహ్ ఒక్కడే విశ్వాని కంతటికీ ఏకైక ప్రభువు అని విశ్వసించటం, ఆయనే సృష్టికర్త, నిర్దేశకుడు, పోషకుడు, రక్షకుడు.
(B) సకల ఆరాధనలకు అల్లాహ్ ఒక్కడే అర్హుడు. తౌహీద్-అల్-ఉలూహియత్ అల్లాహ్ తప్ప వేరెవ్వరూ ఆరాధనలకు (ప్రార్థనలు, వేడుకోలు, సహాయం అర్థింపు, ఒట్టులు - ప్రమాణాలు, బలి సమర్పణ, దాన ధర్మాలు, ఉపవాసదీక్షలు, హజ్ యాత్ర)అర్హులు కారు.(C) అల్లాహ్ యొక్క పేర్లు మరియు సుగుణాలలో ఏకత్వం. తౌహీద్-అస్మా వ సిఫాత్. (i) అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లం సూచించిన అల్లాహ్ ను పేర్ల తోనే పిలవాలి. (ii) అల్లాహ్ ను కాక వేరే ఎవరినీ ఈ పేర్లు / సుగుణాలతో పిలవ కూడదు. (ఉదా - అల్ కరీం) (iii) అల్లాహ్ తన గ్రంథం (ఖుర్ఆన్)లో పేర్కొన్న లేదా ఆయన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన అల్లాహ్ యొక్క సుగుణాలను / విశిష్టతలను ఏ మార్పులు, చేర్పులు లేకుండా, ఇతరులకు వీటిని ఆపాదించకుండా

నమ్మాలి. ఉదాహరణకు ఖుర్ఆన్ లో(20:5) పేర్కొన్న విధంగా "అల్లాహ్ తఅలా అర్ష్-సింహాసనం పై అధిష్టుడై ఉన్నాడు. ఆయన సింహాసనం ఏడవ ఆకాశం పై ఉంది. ప్రతీరోజు రాత్రి ఆఖరు మూడవ భాగంలో మరియు అరఫాత్ రోజున (జిల్ హజ్ మాసపు 9 వ రోజు) అల్లాహ్ దగ్గర్లోని (మొదటి) ఆకాశానికి వస్తాడని" ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పేర్కొన్నారు. అల్లాహ్, భౌతికస్థితిలో మనతో పాటు లేడు. కాని ఆయన జ్ఞానం మనల్ని ఆవరించి ఉంది. "ఆయనను పోలిందేదీ లేదు, మరియు ఆయన సర్వం వినేవాడు చూసేవాడు". (ఖుర్ఆన్ 42:11) సర్వం వినే, చూసే సంపూర్ణ శక్తి అల్లాహ్ కు ఉందని కాని ఆ శక్తి ఏ పోలికలు లేనిదని ఈ పవిత్ర ఖుర్ఆన్ శ్లోకం నిరూపిస్తుంది. అలాగే ఖుర్ఆన్ లో అల్లాహ్ తెలిపినట్లు"నేను నా రెండు చేతులతో సృష్టించిన" (ఖుర్ఆన్ 38:75) మరియు "అల్లాహ్ చేయి వారి చేతుల పై ఉంది". (ఖుర్ఆన్ 48:10). ఈ వాక్యల ద్వారా అల్లాహ్ కు చేతులు ఉన్నాయని తెలుస్తుంది. కాని వాటిని పోలిన వేవీ లేవు. "అల్లాహ్ ఇక్కడ, అక్కడ, మనషుల హృదయాల్లో అన్ని చోట్లా ఉన్నాడు, అల్లాహ్ సర్వాంతర్యామి" అని కొందరు భ్రమపడుతున్నట్లు కాకుండా, అల్లాహ్ యొక్క ప్రవక్తలు నూహ్ అలైహి వసల్లం నుంచి, ఇబ్రాహీం అలైహి వసల్లం, మూసా అలైహి వసల్లం, ఈసా అలైహి వసల్లం మరియు ఆఖరు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వరకు అందరూ ఉంచిన నిజమైన విశ్వాసాన్నే ఉంచవలెను. ఈ మూడు భాగాలు లా ఇలాహ ఇల్లల్లాహ్ (అల్లాహ్ తప్ప వేరే ఆరాధ్యుడు లేడు) లో మిళితమై ఉన్నాయి. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను అనుసరించటం చాలా అవసరం (వాజిబ్ అల్ ఇత్తబా)

**తౌహీద్**
**التوحيد**

| | |
|---|---|
| తౌహీద్ التوحيد | ఇది తౌహీద్-అల్-ఉలూహియత్ లోని ఒక ముఖ్య భాగం."ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ ప్రవక్త అని నేను సాక్షమిస్తున్నాను" అనే పదంలో కూడా దీనర్థం దాగిఉంది. అంటే అనుసరించేందుకు అల్లాహ్ గ్రంథం (ఖుర్ఆన్) తరువాత అల్లాహ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తప్ప వేరే ఎవరూ అర్హులు కారు.(ఖుర్ఆన్ 59:7, 3:31) |
| థరీద్ الثريد | మాంసం మరియు రొట్టెతో వండే ఒక ప్రత్యేక వంటకం. |
| థలాథహ్ الثلاثة | అబూదావూద్, నసాయి, తిర్మిదీ హదీథ్ గ్రంధకర్తలు |
| థూర్ الثور | మదీనాలోని ఒక ప్రసిద్ధ పర్వతం. |
| థనియ్యతుల్ వదాఅ ثنية الوادع | మదీనా సమీపంలోని ఒక ప్రదేశం. |
| దగాబీస్ الضغابيس | పాములాంటి పొడవైన దోసకాయలు. ఏకవచనం - అద్దగాబస్ |
| దబూర్ الدبور | కందిరీగ రెక్క. |
| దజ్జాల్ الدجال | అబద్ధపు మోసపూరితమైన మసీహ్ (Antichrist). భాషాపరంగా అసత్యవాది. బూటకాలతో మోసం చేసేవాడు, వంచించే వాడు,(6:158 దగ్గర ఉన్న ఫుట్ నోటు, హదీథ్ నెం. 649-650 vol 4, సహీహ్ బుఖారీ.) |
| దయ్యాన్ الديان | అల్లాహ్ యొక్క శుభనామాలలో ఇదొకటి - ప్రజల జవాబుదారీతనపు(accountability) లెక్కలను తీర్పు దినాన చూస్తూ, వారి వారి ఆచరణల పై న్యాయ విచారణ చేసే ఏకైక న్యాయాధికారి - అల్లాహ్. |
| దాత ఇర్ఖ ذات عرق | ఇరాఖ్ వైపు నుండి వచ్చే ఉమ్రా యాత్రికుల కోసం ప్రత్యేకించబడిన మక్కా సరిహద్దు మీఖాత్ ప్రాంతం. |

| | |
|---|---|
| దాతున్నితాఖైన్ ذات النطاقين | అబూ బకర్ సిద్ధీఖ్ రదియల్లాహు అన్హు కుమార్తె అస్మా రదియల్లాహు అన్హాకు ఇవ్వబడిన బిరుదు. దీని అర్థం - రెండు నడుం పట్టాలున్న (బెల్టులు) స్త్రీ. ఒక సందర్భంలో ఆవిడ తన నడుం పట్టానే రెండుగా చీల్చి, దానితో భోజన సామగ్రిని మూటకట్టిన వైనానికి గుర్తుగా ఈ బిరుదును ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చారు. |
| దానిఖ్ | దిర్హంలో 6వ వంతుకు సమానమైన విలువ గల నాణెం |
| దారుల్ ఖదాఅ دار القضاء | న్యాయస్థానం, కోర్టు. |
| దాతువా ذی طوی | మక్కాలోని ఒక లోయ. దీనిలో ప్రసిద్ధి చెందిన ఒక బావి ఉన్నది. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మక్కా ఒక చిన్న పట్టణంగా ఉండేది. ఆ బావి మక్కా పరిధికి బయట ఉండేది. నేడు మక్కా పట్టణం బాగా వ్యాపించడం వలన, ఇది మక్కా పరిధి లోపలకు వచ్చేసినది. |
| దిమ్మీ الذمي | ఇస్లామీయ ప్రభుత్వ సంరక్షణలో క్షేమంగా జీవిస్తున్న ఇతర ధర్మాలకు చెందిన ముస్లిమేతరులు. |
| దియహ్ الدية | బహువచనం దియాత్. దోషి తను చేసిన హత్య లేదా గాయాలకు బదులుగా హతుని బంధువులకు లేక గాయాలైన వారికి చెల్లించే పరిహారపు సొమ్ము. |
| దిర్హమ్ الدرهم | రెండు వైపులా అంచులు కత్తిరింపబడిన 50 బార్లీ గింజల బరువుకు సరితూగే వెండినాణెం. దీని విలువ 1/12వ వంతు బంగారపు ఉఖియ్యాహ్ కు సమానం. |
| దీబాజ్ الديباج | కల్తీలేని స్వచ్ఛమైన సిల్కు వస్త్రం. |

| | |
|---|---|
| దీనార్ الدينار | ప్రాచీన బంగారపు నాణెం. |
| దుహా الضحى | పూర్వాహ్నము. |
| దుల్ అర్హామ్ ذوو الأرحام | తల్లి తరుపు బంధువులు. |
| దుల్ ఖఅదహ్ ذو القعدة | ఇస్లామీయ కాలెండరులోని పదుకొండవ నెల. |
| దుల్ ఖర్నైన్ ذو القرنين | మొత్తం ప్రపంచాన్నే ఏకంగా పరిపాలించిన ఒక పూర్వ కాలపు మహా చక్రవర్తి. నిజమైన దైవవిశ్వాసి, అతడి గురించిన కథ ఖుర్ఆన్ లో 18:83 ప్రస్తావించబడినది. |
| దుల్ ఖలశహ్ ذو الخلصة | అల్ కాబా అల్ యమానియ్యాహ్. (విగ్రహారాధన జరుగు తుండిన యెమన్ దేశంలోని ఒక ఆలయం.) ఇది ఖథాఅమ్ మరియు బుజైలాహ్ తెగలకు చెందినది. |
| దుల్ ఫరాయిద్ ذو الفرائض | మరణించిన బంధువు తరుపు వారసత్వపు పంపకం లో నుండి కొంత భాగాన్ని పొందే, ఖుర్ఆన్ తెలిపిన వారసులు. మిగిలినవారిని అసబహ్ **العصبة** అంటారు |
| దుల్ హిజ్జహ్ ذو الحجة | ఇస్లామీయ కాలెండరులోని పన్నెండవ నెల. |
| దుల్ హులైఫహ్ ذو الحليفة | మదీనా వైపు నుండి వచ్చే ఉమ్రా యాత్రికుల కోసం ప్రత్యేకించబడిన మక్కా సరిహద్దు ప్రాంతం. ఈనాడు ఇది 'అబ్యార్ అలీ' పేరుతో పిలవ బడుతున్నది. |
| దూమహ్రమ్ ذو محرم | వివాహం బంధానికి పూర్తిగా, అన్ని పరిస్థితులలోను నిషేధించబడిన దగ్గరి పురుష బంధువు (తోబుట్టిన సోదరుడు, తండ్రి, మేనమామ,కొడుకు...) మరియు భర్త. |

**నఖీబ్ النقيب** ఏదైనా దండయాత్రలో 6 గురు సైనికులకు నాయకత్వం వహిస్తున్న ఒక సైనిక నాయకుడు. ఒక తెగ నాయకుడు.

**నజష్ النجش** కొనాలనే ఉద్దేశం అస్సలు లేకపోయినా (ఎక్కువ ధర ఇవ్వజూపుతూ) కొనటానికి ప్రయత్నిస్తున్నట్లు వంచన చేయటం, మోసం చేయటం. అంటే వాస్తవంగా కొనాలను కుంటున్న వారిని ఊరించి మరియు వంచించి ఆ వస్తువును అసలు ధర కంటే ఎక్కువ ధరకు కొనేటట్లు పురిగొల్పటం.

**నజాషీ النجاشي** ఇథియోపియా రాజుల వంశానికి ఇవ్వబడిన పేరు. కాని, ఇక్కడ నెగస్ అనే రాజు గురించి ప్రత్యేకంగా ఈ పదం వాడబడినది.

**నజ్వా النجوى** తీర్పుదినాన అల్లాహ్ మరియు ఆయన యొక్క ప్రతి ఒక్క దాసుడికి మధ్య జరిగే ఏకాంత సంభాషణ. దీని ఇంకో అర్థం రహస్య సమాలోచన, సమావేశం, సంప్రదింపులు. దివ్యఖుర్ఆన్ 58:7-13 ఆయత్ లలో, దివ్యఖుర్ఆన్ 11:18 ఫుట్ నోట్, సహీహ్ బుఖారీ - మూడవ హదీథ్ గ్రంథంలోని 621వ హదీథ్ చూడండి.

**నబీద్ النبيذ** మత్తు పానీయం.

**నమీమహ్ النميمة** చాడీలు చెప్పటం

**నవాఫిల్ النوافل** నఫిలా - పదానికి బహువచనం. తప్పనిసరిగా ఆచరించమని ఆదేశించిన ఆచరణలతో పాటు అదనపు ఆరాధనలను వాడుకగా ఆచరించటం.

**నష్ النش** 64గ్రా, 1/2 ఉఖియాహ్ కు సమానమైన బరువు

**నహ్ర్ النحر** భాషాపరంగా గొంతులో ఉండే పెద్ద రక్తనాళాన్ని

(ధమనిని) కోయటం ద్వారా ఒంటెను వధించటం. బలిదినం అనే అర్థం కూడా వస్తుంది. అంటే దుల్ హజ్ నెల 10వ తేదీన హజ్ యాత్రికులు మక్కా సరిహద్దుల బయట ఉన్న మీనా అనే ప్రాంతానికి దగ్గరలో తమ పశువులను బలిచ్చే దినం

**నికాహ్ النكاح** ఇస్లామీయ ధర్మపద్ధతిలో, ఇస్లామీయ చట్టమైన షరియత్ ప్రకారం జరిగే వివాహం.

**నిశాబ్ النصاب** జకాత్ అనే విధిదానం - తప్పని సరి అయ్యే కనీస సంపదనే నిసాబ్ అంటారు. ఉదాహరణ - బంగారపు నిసాబ్ 20 మిథ్ ఖాల్. ఇది దాదాపుగా 94 గ్రాములు. సిల్వర్ యొక్క నిసాబ్ 200 దిర్ హమ్ లు. ఇది దాదాపుగా 640 గ్రాములు. ఆహారధాన్యాల మరియు పళ్ళుఫలాల నిసాబ్ 5 ఔసుఖ్ లు. ఇది దాదాపుగా 673.5 కి.గ్రా. ఒంటెల నిసాబ్ 5 ఒంటెలు, ఆవుల నిసాబ్ 5 ఆవులు మరియు గొర్రెల నిసాబ్ 40 గొర్రెలు. దీని ద్వారా తెలిసే దేమిటంటే - ఎవరి దగ్గరైనా సరే కనీసం 94 గ్రాముల బంగారం లేదా 640 గ్రాల వెండి లేదా 673.5కి.గ్రా. ల పంట లేదా 5 ఒంటెలు లేదా 5 ఆవులు లేదా 40 గొర్రెల కంటే అధికంగా ఉంటే - దాని పై జకాత్ విధిదానం తప్పని సరిగా నిరుపేదలలో ఇస్లాం ధర్మం తెలిపిన విధంగా పంచి పెట్టవలెను.

**నుశుబ్ النصب** నుశుబ్ అంటే ప్రత్యేక ప్రదేశాలలో, సమాధుల దగ్గర ప్రతిష్ఠించిన విగ్రహాలు. వీటి దగ్గర నియమిత సమయ సందర్భాలలో, నియమిత రుతువులలో ఆయా విగ్రహాల, జిన్నాతుల, దేవదూతల, పుణ్య పురుషుల, సన్యాసుల పేర్ల మీద - వారి గౌరవార్థం లేదా వారి నుండి ఏదైనా ప్రయోజనం పొందాలనే ఆశతో బలి సమర్పించటం.

నూన్ نون చేప

ఫఖీహ్ الفقية ఇస్లామీయ ధర్మశాస్త్రంలో పాండిత్యం సంపాదించి, తీర్పులు ఇవ్వగలిగిన స్థాయికి చేరిన వ్యక్తి.

ఫజర్ الفجر ఉదయపు నమాజు. ఉషోదయం, వేకువఝాము, సూర్యోదయానికి ముందే ఆచరించే నమాజు.

ఫదక్ فدك మదీనా పట్టణానికి దగ్గరలోని ఒక పట్టణం.

ఫరాయిద్ الفرائض మృతుని బంధువులకు చేరవలసిన వారసత్వపు భాగం. ఖుర్ఆన్ 4వ అధ్యాయం11,12 మరియు 176వ వచనంలో వారసత్వపు భాగాల (1/2, 1/4, 1/3, 1/6, 1/8, 2/3) గురించి వివరించబడినది.

ఫరీదహ్ الفريضة ఆజ్ఞాపించబడిన కర్తవ్యం, పని.

ఫర్దల్ఐ..న్ فرض العين ఇది ప్రతి ఒక్కరూ తప్పని సరిగా, విధిగా ఆచరించవలసిన వ్యక్తిగత కర్తవ్యం.

ఫర్దల్ కిఫాయహ్ فرض الكفاية ఇది అందరి పై తప్పని సరిగా, విధిగా ఉన్న సామూహిక, సమిష్టి, మూకుమ్మడి కర్తవ్యం. సమాజం లో ఎవరో ఒకరు వీటిని బాధ్యతగా పూర్తి చేస్తే చాలు. అంతేకాని ప్రతి ఒక్కరు విధిగా పాల్గొనవలసిన అవసరం లేదు.

ఫాహిష్ الفاحش దుర్భాషలాడే వారు, చాడీలు చెప్పేవారు.

ఫతాత్ الفتاة యువతి లేదా బానిస స్త్రీ.

ఫిఖ్ الفقة మంచి చెడులను, పాపపుణ్యాలను ప్రామాణిక గ్రంథాల ఆధారంగా తెలిపే ఇస్లామీయ ధర్మశాస్త్రం.

ఫిత్నహ్ బహువచనం - ఫితాన్. అరాచక సమయం, హింస,

**الفتنة** — అలజడి, ధర్మంలో కలతలు, గందరగోళం. ముస్లింలలో భేదాలు మరియు తగవులు, కలహాలు, ఘర్షణలు, కొట్లాటలు జరుగుతున్న సమయం.

**ఫిద్యహ్ الفدية** — తప్పిపోయిన లేదా సరిగ్గా పూర్తి చేయని, తప్పని సరి ఇస్లామీయ ధర్మాచరణకు (హజ్ యాత్ర, రమదాన్ ఉపవాసం వదిలివేసిన ఆచారాలు లేదా సరిగ్గా చేయని ఆచరణలు మొ.) బదులుగా చెల్లించవలసిన పరిహారం - సాధారణంగా ధనరూపంలో లేక ఆహార ధాన్యాల రూపంలో లేక పశుబలి రూపంలో ఉంటుంది.

**ఫిర్దౌస్ الفردوس** — స్వర్గలోకాల మధ్యలో, ఇతర స్వర్గాల కంటే ఎక్కువ ఎత్తులో ఉన్న, మహోన్నతమైన స్వర్గం.

**ఫీఇ الفيء** — యుద్ధం చేయకుండానే లభించిన సమరసొత్తు.

**బఖీఇ البقيع** — మదీనాలోని సమాధి స్థలం. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క అనేక కుటుంబ సభ్యులు,సహచరులు ఇక్కడ ఖననం చేయబడినారు

**బదనహ్ بدنة** — బహువచనం - బుద్న్. యాత్రికులు పవిత్ర స్థలం దగ్గర బలిదానంగా అర్పించే సంకల్పంతో తమతో పాటు మక్కా నగరానికి తోలుకు వచ్చిన ఒంటె, ఆవు, ఎద్దు.

**బద్ర్ البدر** — ఇది మదీనా పట్టణానికి దక్షిణాన దాదాపుగా 150 కి.మీ.ల దూరంలో ఉన్న ప్రఖ్యాత ప్రదేశం. ఇక్కడ ముస్లింల మరియు విగ్రహారాధకులైన ఖురైషీయుల మధ్య ఇస్లామీయ చరిత్రలోని మొట్టమొదటి మహా యుద్ధం జరిగినది.

**బహిరహ్ البحيرة** — పాలిచ్చే ఆడ ఒంటె. ప్రత్యేకంగా దీని పాలను కేవలం విగ్రహారాధన కోసం మరియు ఇతర అసత్య దేవుళ్ళ ఆరాధనల కోసం వదిలిపెట్టేవారు.

| | |
|---|---|
| **బను అల్ అస్ఫార్ بنو الأصفر** | బైజాంటీన్ వంశస్థులు. |
| **బర్ر్ البر** | అల్లాహ్ యొక్క భయభక్తులు గల దైవదాసులు. |
| **బాలామ్ بالام** | ఎద్దు. |
| **బిదాహ్ البدعة** | ఇస్లాంధర్మంలో చేర్చబడిన ఎటువంటి ప్రామాణిక ఆధారాలు లేని ప్రతి విపరీత, నూతన కల్పితాచారం. |
| **బిన్తె లబూన్ بنت لبون** | 2 సంవత్సరాల వయస్సు గల ఆడ ఒంటె. |
| **బిన్తె మఖాద్ بنت مخاض** | ఒక సంవత్సరం వయస్సు గల ఆడ ఒంటె. |
| **బురాఖ్ براق** | కంచర గాడిద కంటే పెద్దది మరియు గుర్రం కంటే చిన్నది అయిన ఒక ప్రత్యేక జంతువు. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం దీనిపై కూర్చుని మేరాజ్ -స్వర్గలోకపు యాత్ర చేశారు. |
| **బై అఁతు ర్రిద్వాన్ بيعة الرضوان** | ఇది మక్కా దగ్గరి హుదైబియా అనే ప్రాంతంలో హిజ్రీ 6వ సంవత్సరం జరిగిన ఒక సంఘటన. సంధి సంప్రదింపుల కోసం ఖురైషీయుల వద్దకు రాయబారిగా వెళ్ళిన ఉథ్మాన్ రదియల్లాహుఅన్హు ను బంధించారనే వార్త దావానలంలా వ్యాపించినది. అప్పుడు ఉథ్మాన్ రదియల్లాహు అన్హు కు హాని కలిగించిన వార్త గనుక నిజమే అయితే, ఖురైషీయులతో యుద్ధం చేయటానికి తామంతా సిద్ధమేనని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేతిపై వారి సహచరులు చేసిన శపథం. |
| **బైతుల్ మఖ్దిస్** | బైత్ అంటే భాషాపరంగా గృహం. సాధారణంగా మస్జిద్ లను ‘బైతుల్లాహ్’ అంటే ‘అల్లాహ్ యొక్క |

| | |
|---|---|
| **بيت المقدس** | గృహాలు' అని పిలుస్తారు. 'బైతుల్ మఖ్దిస్' అనేది జెరసలెం లోని ప్రఖ్యాత మస్జిద్. ఇస్లాంలో దీనికి మూడవ పవిత్ర స్థానం ఇవ్వబడుతున్నది. వరుస క్రమంలో మొదటి పవిత్ర మస్జిద్, మక్కాలోని మస్జిద్ అల్ హరమ్, రెండో పవిత్ర మస్జిద్, మదీనా లోని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క మస్జిదె నబవీ. |
| **బైతుల్ మఆమూర్ البيت المعمور** | 7వ ఆకాశం (స్వర్గం) లోని అల్లాహ్ యొక్క గృహం. |
| **బైతుల్ మిద్రాస్ بيت المدراس** | మదీనా లోని ఒక ప్రాంతం (ఇది యూదుల కేంద్రంగా ఉండేది) |
| **బైయుహ్ البيعة** | ఇస్లామీయ ధర్మంలో ప్రజలు తమ ఇమాంకు (నాయకుడికి), తాము సంపూర్ణ విధేయులమై ఉంటామని చేసే ప్రమాణం, వాగ్దానం. |
| **మక్రూహ్ المكروه** | నిరుత్సాహపరచ బడినవి, ఇస్లాం ధర్మపరంగా ఈ పనులు, ఆచరణలు హరాం కానప్పటికీ, వీటి పై ఎటువంటి శిక్షా లేకపోయినప్పటికీ, వీటిని చేయక పోవటం మంచిదని తెలుపబడినది. |
| **మఖామె ఇబ్రాహీం مقام إبراهيم** | పవిత్ర కాబాగృహాన్ని ప్రవక్త ఇస్మాయీల్ అలైహిస్సలాం నిర్మిస్తుండగా, ప్రవక్త ఇబ్రాహీం అలైహిస్సలాం నిర్మాణాన్ని సరిచూసేందుకు నిలుచున్న రాయి. |
| **మఖామె మహ్మూద్ المقام المحمود** | అత్యున్నత స్వర్గంలోని మహోన్నత స్థానం. ఇతరులెవ్వరికీ కాకుండా, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కు ఇది ప్రసాదించబడును. సహీహ్ బుఖారీ 6వ హదీథ్ గ్రంథంలోని 242వ హదీథ్. |

| | |
|---|---|
| మగాఫీర్ المغافير | దుర్వాసన కొట్టే జిగురులాంటి పదార్థం. |
| మగ్రిబ్ المغرب | సూర్యాస్తమయం అయిన వెంటనే ఆచరించే నమాజు. |
| మజారఅఃహ్ المزارعة | వ్యవసాయం |
| మత్రస్ مترس | "భయపడవద్దు" అనే అర్థమిచ్చే పర్షియన్ పదం. |
| మథానీ المثاني | మాటిమాటికీ పఠించబడే ఖుర్ఆన్ వచనాలు, అదే సూరహ్ ఫాతిహా అధ్యాయం. ఇది సలాహ్ (నమాజు) లోని ప్రతి రకాతులో పఠించబడుతుంది. |
| మనాసికల్ హజ్ వల్ ఉమ్రహ్ مناسك الحج والعمرة | హజ్ కు సంబంధించిన ఆచరణలు - ఇహ్రాం ధరించటం, కాబా యొక్క ప్రదక్షిణ, అస్సఫా మరియు మర్వాహ్ మధ్య సయీ చేయటం, అరాఫాత్ మైదానంలో నిలుచోవటం, ముజ్దలిఫా - మీనాలలో ఉండటం, జమరాత్ పై రమీ (కంకరరాళ్ళు విసరటం) చేయటం, హదీ (జంతు బలి) ఇవ్వటం మొదలైనవి. పూర్తి వివరాలకు - సహీహ్ బుఖారీ 2వ, 3వ గ్రంథాలను (హజ్, ఉమ్రాల అధ్యాయాలను) చూడవలెను |
| మనిహాహ్ المنيحة | బహువచనం - మనాఇహ్. తాత్కాలికంగా కొంత కాలం కోసం బహుమతిగా ఇతరులకు ఇవ్వబడే ఆడ ఒంటె లేక గొర్రె. కొంతకాలం దాని పాలు పితుక్కుని, ఆ తర్వాత దాని స్వంత యజమానికి తిరిగి వాపసు చేయబడును. |
| మమ్లూక్ المملوك | ఒక పురుషు బానిస, దాసుడు. |
| మవాలీ | ఒరిజినల్ గా ఒకప్పుడు బానిసలుగా జీవించిన, |

| | |
|---|---|
| الموالي | అరబ్ ప్రాంతాలకు చెందని వారు. |
| మహర్ المهر | వివాహంలో భర్త భార్యకు ఇచ్చే కట్నం డబ్బులు. జీవితాంతం దీని పై పూర్తి హక్కులు భార్యకే చెందుతాయి. |
| ముహ్రమ్ المحرم | దు మహ్రమ్ చూడండి. |
| మఆఫిరీ معافري | యెమన్ దేశపు ప్రత్యేకమైన దుస్తులు |
| మయాథిర్ المياثر | మెత్తటి సిల్కు దిండులు. |
| మగాజి المغازي | మగ్జ కు బహువచనం. పవిత్ర యుద్ధం లేదా అది జరిగిన చోటు లేదా అల్లాహ్ కోసం యుద్ధం చేసిన యుద్ధవీరుడి ఆచరణలు మరియు సుగుణాలు. |
| మదీనహ్ المدينة | ప్రపంచ ప్రసిద్ధ, ప్రముఖ పట్టణం. ఇది ప్రస్తుత సౌదీ అరేబియా దేశంలో ఉన్నది. ఇక్కడ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క మస్జిద్ ఉన్నది. పూర్వకాలం ఇది యత్రిబ్ అనే పేరుతో పిలవబడేది. |
| మర్వహ్ المروة | మక్కాలో మస్జిద్ అల్ హరాం కు ఆనుకుని ఉన్న చిన్న కొండ. |
| మషఅరల్ హరామ్ المشعر الحرام | ముజ్దలిఫా - అనే పై అంశంలో వివరించబడినది. |
| మసీహద్దజ్జాల్ المسيح الدجال | బూటకపు మసీహ్ (ఖుర్ఆన్ లోని 6వ అధ్యాయం 158వ వచనం మరియు సహీహ్ బుఖారీ 4వ హదీథ్ గ్రంథంలోని 649 మరియు 650 హదీథ్ లు) |

| | |
|---|---|
| మస్జిదుల్ అఖ్సా المسجد الأقسى | భూలోకంలోని మూడో అత్యంత పవిత్ర స్థానం. ఇది జెరుసలెం లో ఉన్నది. |
| మస్జిదల్ హరామ్ المسجد الحرام | అల్ మస్జిద్ అల్ హరాం అనేది భూలోకంలోని అత్యంత పవిత్రమైన స్థానం. పవిత్ర కాబా గృహం దీని ప్రాంగణంలోనే ఉన్నది. |
| మాషా అల్లాహ్ ماشاء الله | ఇది ఒక అరబీ భాషా వచనం. దీని అర్థం - ఏదైతే అల్లాహ్ తలుస్తాడో. ఇలా పలకటం ఒక మంచి పద్ధతి. |
| మిజన్నహ్ المجنة | మక్కాలోని ఒక ప్రదేశం. |
| మిథ్ఖాల్ المثقال | బంగారాన్ని తూచటానికి వినియోగించే ఒక ప్రత్యేకమైన తూకం. ఇది కొంచెం అటూఇటూగా 4-2/7 గ్రాములకు సమానం. 20 మిథ్ఖాల్ = దాదాపు 94 గ్రాములు. |
| మిస్వాక్ المسواك | అరాక్ అనే చెట్టు వేళ్ళు, వీటిని పళ్ళు తోముకోవటానికి వినియోగిస్తారు. |
| మిహ్జన్ المحجن | పట్టుకోవటానికి అనువుగా పై భాగం వంచబడిన చేతి కర్ర. |
| మీఖాత్ الميقات | బహువచనం - మవాఖీత్ المواقيت. ఉమ్రా లేక హజ్ చేయాలనే సంకల్పంతో వేర్వేరు దిక్కుల నుండి మక్కా చేరే యాత్రికుల కోసం ఆయా మార్గాలలో నిర్ణయించబడిన మక్కా పట్టణపు సరిహద్దు ప్రాంతాలు. వీటిని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిశ్చయించినారు. ఇక్కడ యాత్రికులు ఇహ్రామ్ ధరిస్తారు. |

| | |
|---|---|
| ముఃదిన్ المؤذن | మస్జిద్ కు వచ్చి, నమాజు చేసుకుని, అల్లాహ్ నుండి శుభాలు పొందమని బిగ్గరగా అదాన్ (నమాజు సమయం ఆసన్నమైందని ఇచ్చే పిలుపు) పిలుపు నిచ్చే వ్యక్తి. |
| ముఃతకిఫ్ المعتكف | ఏతేకాఫ్ (కేవలం అల్లాహ్ కోసం మస్జిద్ లో ఉండే ఏకాంతవాసం) స్థితిలో ఉన్న వారు. |
| ముఅఃవ్విదాత్ المعوذات | సూరతు అల్ ఫలఖ్ (ఖుర్ఆన్ లోని 113వ అధ్యాయం), సూరతు అన్నాస్ (ఖుర్ఆన్ లోని 114వ అధ్యాయం) |
| ముకాతబ్ المكاتب | కొంత ధనం ఇచ్చి, దాస్యం నుండి స్వేచ్ఛ పొందటానికి తన యజమానితో ఒప్పందం చేసుకున్న ఒక బానిస |
| ముఖ్రదమ్ المخضرم | బహవచనం-ముఖధరూన్. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో ఇస్లాం స్వీకరించినా, తన కళ్ళతో ఆయనను చూడలేక పోయిన వ్యక్తి. |
| ముజజ్జిజ్ المجزز | కాళ్ళచేతుల గీతల (గుర్తులను) గురించిన జ్ఞానం కలిగిన వ్యక్తి. |
| ముజాహిద్ المجاهد | బహువచనం - ముజాహిదున్. జిహాద్ లో పాల్గొనే ముస్లిం యుద్ధవీరుడు. |
| ముజ్తహిదూన్ المجتهدون | ధర్మం గురించిన ఏ ఆలోచననైనా సరే, ఖుర్ఆన్ మరియు సున్నత్ ల ఆధారంగా ఉంటేనే అనుసరించే ఇస్లామీయ ధర్మ పండితులు. |
| ముజ్దలిఫహ్ المزدلفة | మక్కా పోలిమేలలోని ఒక ప్రదేశం. హజ్ యాత్రికులు ఆరఫాత్ దినం రాత్రి ఇక్కడ ఆకాశం క్రింది నిద్రపోతారు. |
| మునా,మీనా منى | మక్కా సరిహద్దుల బయట, అరాఫాత్ మైదానానికి పోయే దారిలో ఉన్న పవిత్ర యాత్రా స్థలం. మక్కా |

| | |
|---|---|
| | నుండి ఇది దాదపుగా 8 కి.మీ.ల దూరంలో మరియు అరాఫాత్ మైదానం నుండి దాదాపుగా 16 కి.మీ. దూరంలో ఉన్నది. |
| **ముఅల్లఫతుల్ ఖులూబ్ مؤلفة القلوب** | ఇస్లాం ధర్మాన్ని క్రొత్తగా స్వీకరించిన వారు, ధర్మంలో నిలద్రొక్కుకోవటానికి, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన ఆర్థిక సహాయం. |
| **ముజాబనహ్ المزابنة** | ఎండిపోయిన ఖర్జూరపు పళ్ళకు బదులుగా తాజా ఖర్జూరపు పళ్ళు అమ్మటం. మరియు ఎండిపోయిన ద్రాక్షపళ్ళకు బదులుగా తాజా ద్రాక్ష పళ్ళు అమ్మటం. పై రెండు సందర్భాలలోను, ఎండిపోయిన వాటిని తూకం వేస్తారు కాని తాజా వాటిని చెట్టుపై ఉండటం వలన, ఉజ్జాయింపు లెక్క కడతారు, అంటే తూకం వేయకుండా అంచనా వేస్తారు. |
| **ముత్తఫిఖ్ అలైహ్ متفق عليه** | దీని అర్థం - 'అంగీకరించిన దానిపై లేదా అందరూ అంగీరించిన దానిపై'. సహీహ్ బుఖారీ మరియు సహీహ్ ముస్లిం హదీథ్ సంకలన గ్రంథాలు, రెండింటిలోను ఉన్న హదీథ్ గురించి ఈ పదం వాడబడుతున్నది. |
| **ముతఅహ్ المتعة** | తాత్కాలిక వివాహం. ఎవరైనా స్వస్థలం నుండి దూరంగా ఉన్నప్పుడు తాత్కాలికంగా ఇటువంటి వివాహం చేసుకోవటానికి ఇస్లాంధర్మ తొలికాలంలో అనుమతి ఇవ్వబడినది. కాని కొంత కాలం తర్వాత అల్లాహ్ ఆదేశాలననుసరించి ఇది నిషేధించబడినది. |
| **ముతఫహిష్ المتفحش** | దుర్భాషలాడేవారు, చాడీలు పలికేవారు. |
| **ముతషాబిహాత్ المتشابهات** | ఖుర్ఆన్ లోని కొన్ని వచనాలు. ఇవి అస్పష్టంగా ఉండి, అర్థం చేసుకోవటానికి చాలా కష్టంగా ఉంటాయి. |

| | |
|---|---|
| ముత్తఖూన్ المتقون | అల్లాహ్ యొక్క భయభక్తులు మెండుగా ఉండి, సత్యసంధులుగా జీవించే ప్రజలు. అల్లాహ్ దేనినైతే ఆచరించమని ఆదేశించాడో దానిని మాత్రమే ఆచరిస్తూ, దేనినైతే చేయవద్దని ఆదేశించాడో, దాని దరిదాపులకు కూడా పోకుండా జీవితం గడిపుతారు. అల్లాహ్ పై అత్యధికంగా ప్రేమాభిమానాలు చూపుతారు. అల్లాహ్ ఆజ్ఞలను మనస్ఫూర్తిగా శిరసావహిస్తారు. |
| ముదబ్బర్ المدبر | యజమాని మరణం తర్వాత స్వేచ్ఛ ఇవ్వబడుతుందని వాగ్దానం చేయబడిన ఒక బానిస. |
| ముద్ద المد | ఒక కి.గ్రా.లో దాదాపు 2/3వ వంతు తూగే బరువు. |
| ముఫస్సల్, ముఫస్సలాత్ المفصل، المفصلات | దివ్యఖుర్ఆన్ లోని ఖాఫ్ (50వ) అధ్యాయం నుండి చివరి అధ్యాయం (114) వరకు ఉన్న అధ్యాయములు |
| ముబష్షిరాత్ المبشرات | శుభవార్తలు |
| మూబిఖాత్ الموبقات | వినాశకరమైన మహా ఘోర పాపాలు. |
| ములాఅనహ్ الملاعنة | లియాన్ ఆచరించటం. లియాన్ - భార్యాభర్తలలో ఒకరు ఇంకొకరిపై వ్యభిచారం చేసారని ఆరోపించి, న్యాయాధిపతి ముందు ఇస్లామీయ పద్ధతిలో ప్రమాణం చేయటం. |
| ముల్హిదూన్ الملحدون | మతభ్రష్టులు. |
| ముపత్తఅ | ఫిఖ్ హ్ అనబడే ఇస్లామీయ ధర్మశాస్త్రిపు నలుగురు |

| | |
|---|---|
| الموطأ | ప్రధాన ఇమాంల (పండితుల) లో ఒకరైన ఇమాం మలిక్ బిన్ అనస్ సంకలనం చేసిన హదీథ్ గ్రంథం. |
| ముశల్లా المصلى | సలాహ్ -నమాజు చేసే స్థలం. |
| ముష్రికూన్ المشركون | అల్లాహ్ యొక్క ఏకదైవత్వాన్ని మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను విశ్వసించని బహుదైవారాధకులు, విగ్రహారాధ్యులు, విగ్రహారాధకులు, సత్యతిరస్కారులు మరియు అవిశ్వాసులు. |
| ముస్తహాదహ్ المستحاضة | తన మామూలుగా వచ్చే నెలవారి బహిష్టుల మధ్య గర్భాశయం నుండి రక్తంస్రావం జరుగుతున్న స్త్రీ. |
| ముహర్రం المحرم | ఇస్లామీయ కాలెండరులోని మొదటి నెల. |
| ముహశ్శబ్ المحصب | మక్కా బయట ఉన్న ఒక లోయ. అది 'ఖైఫ్ బని కినానాహ్' అనే పేరుతో కూడా పిలవ బడుతుంది. |
| ముహాఖలహ్ المحاقلة | కోతకు సిద్ధముగా ఉన్న పంటను, అంతకు ముందే కోసి ఉంచిన పంటకు బదులుగా అమ్మటం. |
| ముహాజిర్ المهاجر | మక్కా విజయానికి పూర్వం, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవిత కాలంలో వివిధ ప్రాంతాల నుండి మదీనాకు వలస పోయిన మొదటి తరం ముస్లింలు, కేవలం అల్లాహ్ మరియు ఇస్లాం కోసం వలస పోయినవారు మరియు అల్లాహ్ నిషేధించిన ప్రతి దానిని వదిలి వేసినవారు. |
| ముహ్కాం المحكم | సరయైన , సూక్ష్మమైన రద్దుచేయలేని విషయాలు గల ఖుర్ఆన్ వచనాలు. |
| ముహ్రిం المحرم | ఉమ్రా లేక హజ్ చేసే సంకల్పంతో, పరిశుద్ధ స్థితి (ఇహ్రామ్) లోనికి ప్రవేశించిన వారు. |

| | |
|---|---|
| ముహ్రిమహ్ المحرمة | ఇహ్రామ్ పరిశుద్ధ స్థితిలో ఉన్న మహిళ అంటే ఉమ్రా లేక హజ్ చేయాలని ఇహ్రామ్ లో ప్రవేశించిన స్త్రీ. |
| ముహ్సర్ المحصر | ఉమ్రా/హజ్ చేయాలని సంకల్పం చేసుకుని, అనుకోని ఆటంకాలు ఎదురు కావటం వలన, దానిని పూర్తి చేయలేక, మధ్యలోనే విరమించినవారు. |
| మేరాజ్ المعراج | భూలోకం నుండి స్వర్గలోకాల వైపునకు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన ప్రత్యేక ప్రయాణం. (సహీహ్ బుఖరీ హదీథ్ సంకలనం - మొదటి గ్రంథపు 345వ హదీథ్, 4వ హదీథ్ గ్రంథపు 429వ హదీథ్ మరియు 5వ హదీథ్ గ్రంథం 227వ హదీథ్. ఇంకా ఖుర్ఆన్ గ్రంథంలోని 53వ అధ్యాయం, 12వ ఆయత్. |
| మౌఖూదహ్ المقوذة | చనిపోయేవరకు కర్రతో గాని, రాళ్ళతో గాని బాదబడిన పశువు లేదా సరైన పద్ధతిలో జిబహ్ చేయకుండా వేరే విధంగా చంపబడిన పశువు. |
| మౌలా المولی | ఈ పదానికి అనేక అర్థాలు ఉన్నాయి. వాటిలో కొన్ని బానిసత్వం నుండి అప్పుడే విమోచన పొందిన బానిస వ్యక్తి, పరిపాలకుడు, రక్షకుడు, పోషకుడు, ప్రభువు, యజమాని. |
| మౌలాయా مولایا | నా ప్రభువు, నా యజమాని (బానిస తన యజమానిని సంబోధించేటప్పుడు పలికే పదాలు) ఇంకా ఇవే పదాలు స్వేచ్ఛపొందిన బానిస కు కూడ వర్తిస్తాయి. |
| యఖీన్ اليقين | స్వచ్ఛమైన సంపూర్ణ విశ్వాసం. |
| యర్మూక్ اليرموك | షామ్ - సిరియా లోని ఒక ప్రఖ్యాత ప్రదేశం. |
| యథ్రిబ్ يثرب | మదీనా నగరపు ప్రాచీన పేర్లలోని ఒక పేరు. |

| | |
|---|---|
| యలంలమ్ يلملم | యెమన్ వైపు నుండి వచ్చే ఉమ్రా లేక హజ్ యాత్రికుల కోసం, ఇహ్రామ్ పరిశుద్ధ స్థితిలోనికి ప్రవేశించటానికి నిర్ణయించబడిన మీకాత్ అనబడే మక్కా సరిహద్దు ప్రాంతం. |
| యౌముత్తరవియ్యహ్ يوم التروية | దిల్ హజ్ నెల 8వ రోజు. ఆ పవిత్ర దినమున హజ్ యాత్రికులు, మక్కా నుండి బయలుదేరి మీనా చేరుకుంటారు. |
| యౌమున్నఫ్ర్ يوم النفر | దిల్ హజ్ నెల 12వ / 13వ రోజు. హజ్ యాత్రికులు, హజ్ (అరఫాత్, ముజ్దలిఫా, మీనా లో అన్ని విధులు నిర్వర్తించి) పూర్తి చేసుకుని, మీనా నుండి మరలిపోయే రోజు. |
| యౌమున్నహ్ర్ يوم النحر | మక్కాలో పశుబలి ఇచ్చే దిల్ హజ్ నెల 10వ రోజు |
| యౌముర్రఊస్ يوم الرؤوس | "శిరస్సుల దినం". ఈదుల్ అధా మరుసటి రోజు. |
| రకఅహ్ الركعة | సలాహ్ - నమాజులోని ఒక సంపూర్ణ భాగం. నిలుచోవడం, మోకాళ్ళపై చేతులుంచి నడుము వరకు వంగటం మరియు రెండు సార్లు సాష్టాంగ పడటం - ఈ దశలన్నీ కలిసి సలాహ్/నమాజులోని ఒక సంపూర్ణ భాగమగును - దీనినే ఒక రకాతు అంటారు. ఆ యా సమయాలను బట్టి, నమాజులో ఒక రకాతు లేదా రెండు రకాతులు లేదా మూడు రకాతులు లేదా నాలుగు రకాతులు ఉండవచ్చును. |
| రజం الرجم | ఇస్లామీయ చట్ట ప్రకారం - భార్యాభర్తలలో ఎవరైనా ఇతరులతో వ్యభిచరించితే, ఆ అక్రమ సంబంధం పెట్టుకున్న ఘోర పాపిష్టిని రాళ్ళతో కొట్టి చంపే కఠిన శిక్ష. ఇది మరొకరు అటువంటి ఘోరమైన తప్పు చేయకుండా నిరోధిస్తుంది. శిక్షలో కఠినత్వం ఉన్నా మొత్తం సమాజశ్రేయస్సు దృష్ట్యా, కుటుంబ నైతికత విలువలు కాపాడటానికి ఇంకో మార్గం లేదు. |

**రజజ్ الرجز** మాలిన్యం

**రజబ్ رجب** ఇస్లామీయ కాలెండరులోని 7వ నెల.

**రజఅహ్ الرجعة** ఒకటవ లేదా రెండవ విడాకులు ఇచ్చిన తర్వాత, భర్త తన భార్యను మరల తిరిగి వివాహబంధంలోనికి తెచ్చుకోవటం.

**రబ్ الرب** ఏ భాషలోనూ, రబ్ అనే అరబీ పదానికి సరిసమానమైన అర్థం ఇచ్చే పదం లేదు. దీని భావం - సర్వలోకాలకు ప్రభువైన ఏకైక ఆరాధ్యుడు, ఆయనే ఏకైక సృష్టికర్త, యజమాని, నిర్వాహణ కర్త, పోషకుడు, పాలకుడు, యోజన కర్త, రక్షకుడు. అల్లాహ్ యొక్క పేర్లలో ఇదొకటి. ప్రభువు అనేది రబ్ కు దగ్గరగా ఉన్న పదాలలో ఒకటి. ప్రభువు అని వచ్చిన ప్రతి చోటా అది రబ్ అనే పదాన్ని సూచిస్తుందని గమనించవలెను.

**రమల్ الرمل** శారీరక బలప్రదర్శనకు వీలుగా కాళ్ళూ. చేతులు ఊపుతూ వడివడిగా నడవటం. ఇది ప్రత్యేకంగా కాబా యొక్క మొదటి మూడు ప్రదక్షిణాలలో పాటించ బడుతుంది.కేవలం పురుషులు మాత్రమే ఆచరించవలెను

**రమీ الرمي** మీనా దగ్గరలోని జమరాహ్ అనే రాతి స్థంభం పై చిన్న చిన్న రాళ్ళు విసరటం. హజ్ యాత్రలోని ఒక ఆచరణిది.

**రయ్యాన్ الريان** స్వర్గపు ద్వారాలలో ఒక ద్వారం పేరు. ఉపవాసాలు ఎక్కువగా ఉండేవారు దీని ద్వారా స్వర్గంలో ప్రవేశిస్తారు.

**రహన్ الرهن** ఇస్లామీయ ధర్మశాస్త్రం ప్రకారం అర్రహన్ అంటే అప్పు తీసుకున్నప్పుడు, జామీనుగా ఏదైనా వస్తువును తాకట్టు పెట్టడం.

రాహిలహ్ الراحلة — సవారీ కోసం వినియోగించే ఆడ ఒంటె. భాషాపరంగా దీని అర్థం - వాహనం.

రికాజ్ الركاز — పాతిపెట్టబడిన ఖజానా - సిరిసంపదలు

రిదాఅ الرداء — శరీర పై భాగాన్ని కప్పుకునేందుకు వినియోగించే ఒక వస్త్రపు భాగం

రిబా الربا — వడ్డీ. ముఖ్యంగా ఇది రెండు రకాలుగా విభజింపబడినది. 1) రిబా నసియహ్ - ధనం పై వడ్డీ. 2) రిబా ఫద్ల్ - చవకబారు వస్తువుకు బదులుగా ఉన్నతమైన దానిని తీసుకోవటం. ఉదాహరణకు ఎక్కువ మోతాదులో చవకబారు ఖర్జూరపు పళ్ళకు బదులుగా తక్కువ మోతాదులో మంచి నాణ్యత గల ఖర్జూరపు పళ్ళు తీసుకోవటం. ఇస్లాం ధర్ అన్ని విధాల వడ్డీ వ్యాపారాలను స్పష్టంగా నిషేధిస్తున్నది.

రబ్బిఅల్ అవ్వల్ ربع الأول — ఇస్లామీయ కాలెండరులోని మూడవ నెల.

రబ్బుక ربك — మీ రబ్ - మీ ప్రభువు, మీ యజమాని.

రమదాన్ رمضان — ఉపవాసాలు ఉండ వలసిన నెల. ఇది ఇస్లామీయ కాలెండరు ప్రకారం 9వ నెల. ప్రత్యేక కారణాల వలన మినహాయింపున్న వారు తప్ప, మిగిలిన వారందరూ ఈ నెల మొత్తం ఉపవాసాలు ఉండవలెను. ఈ పవిత్ర మాసం లోనే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పై దివ్యఖుర్ఆన్ అవతరణ ప్రారంభమైనది. ప్రతి సంవత్సరం ఈ నెలలోనే వెయ్యి మాసాల కంటే ఘనమైన 'లైలతుల్ ఖదర్' అనబడే ఒక దివ్యమైన రాత్రి వస్తుంది. అత్యంత ప్రతిష్ఠాకరమైన, నిష్కర్షమైన మొట్టమొదటి బద్ర్ యుద్ధం ఈ నెలలోనే జరిగినది.

**రుఖయ్యహ్ الرقية** రోగాన్ని, వ్యాధిని, జబ్బును నయం చేసే అల్లాహ్ యొక్క శ్లోకాలు. ఇది ఒక విధమైన ప్రత్యేక ట్రీట్మెంట్ పద్ధతి. ఈ పద్ధతిలో దివ్యఖుర్ఆన్ లోని సూరతుల్ ఫాతిహా లేదా ఏదైనా ఇతర సూరాలను - కాండాలను పఠించి, ఉమ్మి తుంపరలతో రోగి యొక్క శరీర భాగాలపై ఊదటం.

**రుఖ్బీ رقبي** తన జీవితకాలం మాత్రమే నివసించటానికి ఎవరికైనా ఇవ్వబడిన ఇల్లు. ఇది అతనికి ఎట్టిపరిస్థితిలోను చెందదు.

**రూహుల్లాహ్ روح الله** ఈ పదాన్ని అర్థం చేసుకోవటానికి, కొన్ని అరబీభాష యొక్క క్రింది మౌలిక నియమాలను ఒకసారి పునశ్చరణ చేసుకోవలెను. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సహచరులలోని మొదటితరం పండితుల, వారి శిష్యుల మరియు కేవలం ఖుర్ఆన్-సున్నత్ ల ఆధారంగానే ఏ దేన్నైనా నిర్ణయించే ఇస్లామీయ ధర్మనిష్ఠాపరులు genitive construction లోని రెండు నామవాచకాల మధ్యన ఉన్న భేదాన్ని స్పష్టపరచటానికి ప్రత్యేక నియమాల్ని రూపొందించారు. 1) రెండు నామవాచకాలలో ఒకటి అల్లాహ్ అయినప్పుడు మరియు రెండో నామవాచకం ఏదైనా వ్యక్తి లేక వస్తువు అయినప్పుడు, రెండో నామవాచకాలైన ఇల్లు, దాసుడు, సందేశహరుడు, జీవాత్మ మొదలైన వాటి యొక్క నియమం ఏమిటంటే అవి ఖచ్చితంగా అల్లాహ్ సృష్టించినవై ఉంటాయి మరియు అల్లాహ్ పేరుతో పాటు ఉండటం వలన రెండో నామవాచకానికి ఘనత, గౌరవ మర్యాదలు చేకూరుతున్నాయి. ఉదాహరణ: బైతుల్లాహ్ - అల్లాహ్ యొక్క గృహం, రసూలుల్లాహ్ - అల్లాహ్ యొక్క సందేశహరుడు, అబ్దుల్లాహ్ - అల్లాహ్

యొక్క దాసుడు, రూహుల్లాహ్ - అల్లాహ్ యొక్క జీవాత్మ. ఇక్కడ గృహం, సందేశహరుడు, దాసుడు మొదలైనవి ఎలాగైతే సృష్టించబడినాయో, అలాగే నిజానికి జీవాత్మ కూడా అల్లాహ్ చేతనే సృష్టించబడినది. ఎలాగైతే అల్లాహ్ "అయిపో" అనగానే ఆదం అలైహిస్సలాం సృష్టించబడినారో, అదే విధంగా యేసు - ఈసా అలైహిస్సలాం కూడా అల్లాహ్ చేతనే ప్రత్యేకమైన పద్ధతిలో సృష్టించబడినారు. 2) కాని రెండింటిలో ఒక నామవాచకం అల్లాహ్ అయివుండీ, రెండో నామవాచకం వ్యక్తి లేక వస్తువు కాకపోయినచో, అది అల్లాహ్ యొక్క ప్రత్యేక లక్షణంగా, సుగుణంగా పరిగణింపబడుతుంది. ఉదాహరణకు ఇల్ముల్లాహ్ - అల్లాహ్ యొక్క ఇల్మ్ - జ్ఞానం, హయాతుల్లాహ్ - అల్లాహ్ యొక్క హయాత్ ఆయువు - ఆయుర్ధాయం, కలాముల్లాహ్ - అల్లాహ్ యొక్క కలామ్ - పలుకు, ధాతుల్లాహ్ - అల్లాహ్ యొక్క ధాతు - స్వత:తనం

**లబ్బైక వ సఅదైక**
**لبيك و سعديك**
నీ పిలుపుకు నేను ప్రతిస్పందిస్తున్నాను మరియు నీ ఆజ్ఞలను నేను విధేయతతో శిరసావహిస్తాను.

**లా ఇలాహ ఇల్లల్లాహ్**
**لاإله إلا الله**
ఆరాధనలకు అర్హతలు కలిగిన వారెవ్వరూ లేరు, కాని ఒక్క అల్లాహ్ తప్ప

**లాత్ & ఉజ్జా**
**اللات و العزى**
హిజాజ్ ప్రాంతంలోని ప్రసిద్ధ విగ్రహాలు. ఇస్లామీయ కాలానికి పూర్వం ప్రజలు వీటిని పూజిస్తుండేవారు.

**లియాన్**
**اللعان**
భార్యాభర్తలలో ఒకరు ఇంకొకరిపై వ్యభిచారం చేసారని ఆరోపించి, న్యాయాధిపతి ముందు ఇస్లామీయ పద్ధతిలో ప్రమాణం చేయటం.ఖుర్ఆన్ 24:6 - 9.

**లుఖతహ్ اللقطة** స్వంత యజమాని పోగొట్టు కోవటం వలన, ఇతరులకు దొరికిన, ఏదైనా వస్తువు లేక పదార్థం. (గుర్తింపు కోసం దారం కట్టిన పర్సు, డబ్బు సంచి మొదలైనవి)

**లైలతుల్ ఖద్ర్ ليلة القدر** ఉపవాసపు నెల (రమదాన్)లోని చివరి పది బేసి సంఖ్య రాత్రులు. అల్లాహ్ వీటిలోని ఒక రాత్రిని వెయ్యి నెలల కంటే శుభమైన రాత్రిగా వర్ణించినాడు. ఎవరైతే ఈ రాత్రి సమయంలో అదనపు నమాజులు చేస్తూ, ఖురఆన్ పఠిస్తూ అల్లాహ్ ను ఆరాధింస్తారో, వారికి అటువంటి 1000 నెలల (దాదాపు 83 సంవత్సరాల నాలుగు నెలలు) ఆరాధనల కంటే అధికమైన పుణ్యాలు లభిస్తాయి. ఆధారం - దివ్యఖుర్ఆన్ లోని 97వ అధ్యాయం మరియు సహీహ్ బుఖారీ 3వ హదీథ్ గ్రంథం 2వ అధ్యాయంలోని 231వ హదీథ్

**వఖ్ఫ్ الوقف** ధర్మాదాయ ధార్మిక సంస్థ.

**వదూ الوضوء** ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన విధంగా కాలకృత్యాలు తీర్చుకోవటం - ముఖాన్ని, చేతులను మోచేతుల వరకు నీటితో కడగటం. తలను, చెవులను తడి చేతులతో తుడుచుకోవటం, చీలమండల వరకు కాళ్ళు కడుక్కోవటం.

**వర్స్ الورس** పసుపు రంగు కొరకు వాడే ఒక రకమైన మొక్క.

**వలాఅ الولاء** అల్-వలాఅ అంటే స్వేచ్ఛ పొందిన బానిసపై స్వేచ్ఛ ప్రసాదించిన వానికి లభించే వారసత్వపు హక్కు. ఇది వంశానుక్రమంలో ఒక భాగం లాంటిది, దీనిని అమ్మలేరు, బహుమానంగా కూడ ఇవ్వలేరని హదీథ్ ద్వారా స్పష్టంగా తెలుస్తుంది. కావున ఆ హక్కును అమ్మటం లేదా బహుమానంగా ఇవ్వటం నిషిద్ధం.

**వలీ الولي** (బహువచనం: ఔలియా) రక్షకుడు, సంరక్షకుడు, మద్దతుదారు, సహాయకుడు, స్నేహితుడు.

**వలీమహ్ الوليمة** నూతన దంపతుల కలయిక తర్వాత అంటే శోభనం రాత్రి గడిపిన తర్వాత పెళ్ళికొడుకు ఇచ్చే విందు.

**వశాయా الوصايا** వీలునామాలు - ఏక వచనం: వశియ్యాహ్.

**వసీలహ్ الوسيلة** అల్లాహ్ సామీప్యాన్ని, అనుగ్రహాన్ని పొందే మార్గం. ఆ పేరుతో అనేక అసత్యమార్గాలు కూడా ఉన్నాయి.

**వస్ఖ్ الوسق** బహువచనం: ఔసాఖ్ లేదా ఔసుఖ్. 60సాల బరువునకు సమానం. అంటే దాదాపు 135 కిలోలకు కొంచెం అటూ ఇటూగా ఉంటుంది.

**వహీ الوحي** అవతరణ. అల్లాహ్ తన ప్రవక్తలకు సందర్భానుసారం అవతరింపజేసిన దివ్యవాణి.

**వాశిల్ الواصل** బంధుమిత్రులతో సత్సంబంధాలు ఉంచేవాడు.

**విత్ర్ الوتر** ఇషా నమాజ్ -రాత్రి నమాజ్ ముగింపులో ఆచరించే నమాజు. దీనిలోని రకాతులు బేసి సంఖ్యలోఉంటాయి.

**విశాల్ الوصال** ఒకటి కంటే ఎక్కువ రోజులు ఎడతెగకుండ ఉపవాస దీక్ష పాటించటం (రమదాన్ నెల కాకుండా).

**వైలక ويلك** శపించడం, శాపనార్థాలు పెట్టడం.

**వైహక ويحك** అల్లాహ్ నీ పై కరుణించుగాక.

**శబాహాహ్ صباحاه** సహాయపడమని అర్థిస్తూ మొర పెట్టుకోవటం.

**శహబాఅ صهباء** ఖైబర్ పట్టణానికి దగ్గర లోని ఒక ప్రదేశం.

**శిఫ్ఫీన్ صفين** సిఫ్ఫీన్ అనే చోట అలీ రదియల్లాహు అన్హు మరియు మావియా రదియల్లాహు అన్హు యొక్క సహచరుల

| | |
|---|---|
| | మధ్య, ఉథ్మాన్ రదియల్లాహు అన్హు హత్య తర్వాత జరిగిన యుద్ధం. |
| శదఖహ్ الصدقة | నిస్వార్థంగా ఇతరులకు ఇచ్చే అన్ని రకాల దానం. |
| శఫా వల్ మర్వహ్ الصفا و المروة | మక్కా లోని మస్జిద్ అల్ హరంలో తూర్పు వైపున ఉన్న రెండు కొండ గుట్టలు. |
| శిహాస్సిత్తహ్ الصحاح الستة | బుఖారీ, ముస్లిం, అబు దావుద్, నసాయి, థిర్మిథి, ఇబ్నె మాజా అనే ఆరు ప్రామాణిక హదీథ్ గ్రంథ సంకలనాలు. |
| శబా الصبا | బాలనేరస్థులు |
| శలాహ్ الصلاة | ఇఖామతుస్సలాత్ అనే పదం చూడండి. |
| శహీహైన్ الصحيحين | ఇమాం బుఖారీ మరియు ఇమాం ముస్లిం ల రెండు హదీథ్ సంకలన గ్రంథాలు. |
| శాఅ الصاع | నాలుగు ముద్ - 3 కిలోలకు సమానమైన తూకం. |
| శాబిఊన్ الصابئون | ఇరాఖ్ దేశంలో నివసిస్తూ, లా ఇలాహ ఇల్లల్లాహ్ అనే పవిత్ర సాక్ష్య వచనాన్ని పలుకుతూ, అజ్జుబుర్ (the Psalms of the Sabi'un) అనే గ్రంథాన్ని చదువే, యూదులు లేదా క్రైస్తవులు కానివారు. |
| శిద్దీఖ్ వ శిద్దీఖూన్ الصديق و الصديقون | ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ను ప్రవక్తగా విశ్వసించిన తొలిసహచరులు. ఖుర్ఆన్ లోని 4:69 వ ఆయత్ చూడండి. |
| శిరాత్ الصراط | శిరాత్ అంటే మార్గం. ఇంకో అర్థం తీర్పుదినాన భయంకర నరకాగ్నిపై నిర్మించబడిన వంతెన. ఇది కత్తి కంటే పదునైనది మరియు వెంట్రుక కంటే సన్నగా ఉంటుంది. దీనిని దాటమని స్వర్గవాసులకు ఆజ్ఞ ఇవ్వబడుతుంది. చిన్న చిన్న పాపాలకు |

పాల్పడేవారిని, ఆ వంతెన పై ఉండే ముళ్ళు పట్టుకుని నరకంలో పడవేస్తాయి.

**శౌమ్ الصوم** ఉపవాసం. ఉషోదయ సమయంలో ఫజర్ నమాజు కోసం పిలిచే అదాన్ నుండి సూర్యాస్తమయం అయిన వెంటనే జరిగే మగరిబ్ నమాజు వరకు ఆహార పానీయాలు సేకరించకుండా, భార్యాభర్తలు సంభోగం చేయకుండా నిష్ఠగా ఇస్లామీయ పద్ధతి ప్రకారం ఉపవాసం ఉండటం.

**షఅ(బాన్ شعبان** ఇస్లామీయ కాలెండరు లోని ఎనిమిదవ నెల.

**షవ్వాల్ شوال** ఇస్లామీయ కాలెండరులోని 10వ నెల.

**షహాదహ్ الشهادة** "కేవలం ఒక్క అల్లాహ్ కు తప్ప, ఆరాధింపబడే హక్కు ఇంకెవ్వరికీ లేదు మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశహరుడు" అనే విశ్వాసపు ప్రకటన పై మనస్ఫూర్తిగా సాక్ష్యమివ్వటం.

**షామ్ الشام** సిరియా ప్రాంతం

**షిఖాఖ్ الشقا ق** భార్యాభర్తల మధ్య విబేధం లేదా ఎవరైనా ఇద్దరు వ్యక్తుల మధ్య విబేధం.

**షిగార్ الشغار** ఒక రకమైన వివాహ సంప్రదాయం - దీనిలోని వ్యక్తులు తమ కుమార్తెలను, సోదరీలను మహర్ (పెళ్ళికూతురికి పెళ్ళికొడుకు ఇచ్చే కట్నం) ఇవ్వకుండా మార్చుకోవటం. అంటే ఒక కుటుంబం లోని అన్నాచెల్లెళ్ళకు వేరే కుటుంబపు అక్కాతమ్ముడికి పెళ్ళి చేయుటం. ఈ పద్ధతిలో ఇరువురు పెళ్ళికూతుళ్ళ మహర్ తీసుకునే హక్కు పెళ్ళిపెద్దల స్వార్థానికి బలైపోతుంది.

**షిర్క్ الشرك** అల్లాహ్ యొక్క అద్వితీయమైన ఏకత్వాన్ని

| | |
|---|---|
| | ఖండిస్తున్న భాగస్వామ్యం. అల్లాహ్ ను కాకుండా లేక అల్లాహ్ తో పాటు ఇతరులను కూడా ఆరాధించటం, వేడుకోవటం. |
| సబఅల్ మథానీ **السبع المثاني** | మాటిమాటికీ పఠించబడే ఖుర్ఆన్ ఆయత్ లు, అదే సూరహ్ ఫాతిహా అధ్యాయం. ఇది నమాజులోని ప్రతి రకాతులో పఠించ బడుతుంది. |
| సమి అల్లాహు లిమన్ హమిద **سمع الله لمن حمده** | ఎవరైతే ప్రశంసించారో వారి ప్రశంసలను అల్లాహ్ వింటాడు. |
| సఅదాన్ **السعدان** | పశువులు మేసే ఒక రకమైన ముండ్ల చెట్టు. |
| సఈ **السعي** | ఉమ్రా లేక హజ్ యాత్ర చేసేటప్పుడు, మక్కాలోని కాబాగృహ సముదాయంలోని సఫా మరియు మర్వా అనే రెండు కొండగుట్టల మధ్య ఏడు సార్లు తిరగటం. |
| సకీనహ్ **السكينة** | ప్రశాంతత, శాంతము, ఓదార్పు. |
| సబఅహ్ **السبعة** | బుఖారీ, ముస్లిం, అబు దావుద్, నసాయి, థిర్మిథి, ఇబ్నె మాజా, అహ్మద్ అనే ఏడుగురు హదీథ్ సంకలన కర్తలు. |
| సముర్ **السمر** | ఒక రకమైన చెట్టు. |
| సరియ్యహ్ **السرية** | స్వయంగా పాల్గొనకుండా,ధర్మయుద్ధం కోసం ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పంపిన ఒక చిన్న సైనిక పటాలం. |
| సవీఖ్ **السويق** | రోష్టు చేసిన - కాల్చిన గోధుమ లేదా బార్లీ పిండి తో గాని లేదా పంచదార మరియు ఖర్జురపు పళ్ళతో గాని తయారు చేసిన అంబలి. |

| | |
|---|---|
| సలబ్ السلب | యుద్ధంలో చనిపోయిన, యుద్ధవీరుడి ఆయుధాలు, గుర్రాలు మొదలైనవి. |
| సహూ السهو | నమాజులో ఏదైనా ఆచరణను మరచి పోయి నప్పుడు, నమాజులో ఎన్ని రకాతులు పూర్తి అయ్యాయో జ్ఞాపకం లేనప్పుడు చేసే సజ్దా - సాష్టాంగం. అలాంటి పరిస్థితిలో నమాజుకు చివర రెండు సార్లు సాష్టాంగం చేయవలెను. |
| సహూర్ السحور | ఉపవాసం ఉండాలనే సంకల్పంతో ఉదయపు ఫజర్ నమాజు కంటే ముందు చేసే భోజనం. |
| సాయిబహ్ السائبة | విగ్రహాల, దైవాల, అసత్యపు ఆరాధ్యుల పేర్లపై స్వచ్ఛంగా తిరగటానికీ, తన ఇష్టమొచ్చిన చోట మేయటానికీ వదిలి వేసిన ఆడ ఒంటె. ఖుర్ఆన్ లోని 5:103వ ఆయత్ యొక్క షరా ను చూడండి. |
| సిత్తహ్ الستة | బుఖారీ, ముస్లిం, అబుదావుద్, నసాయి, థిర్మిథి మరియు ఇబ్నె మాజా అనే ఆరు ప్రామాణిక హదీథ్ గ్రంథాల సంకలనకర్తలు. వీటిని సిహాహ్ సిత్తాహ్ అంటారు. |
| సిద్ర్ السدر | తామరపువ్వు మొగ్గ. |
| సుత్రహ్ السترة | చిన్న గోడ లాగా, అడ్డంకి లాగా వాడే వస్తువు. దాదాపుగా ఒక అడుగు ఎత్తు ఉంటుంది. ఎవరైనా నమాజు చేస్తున్నప్పుడు దీనిని తన ముందు ఉంచుకుంటారు. ఇది నమాజు చేస్తున్నవ్యక్తికి, ఇతరులకు మధ్య ఒక గోడగా ఉండి, ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఉంటుంది. |
| సున్దుస్ السندس | ఒక రకమైన సిల్కు వస్త్రం. |
| సున్నహ్ السنة | ముస్లింలు అనుసరించవలసిన ఇస్లామీయ ధర్మ ఆచరణలు, ఆరాధనలు, ఆజ్ఞలు, ఆదేశాలు, ప్రవక్త |

| | |
|---|---|
| | ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలు, అనుమతులు, జీవన విధానం మొదలైనవి. |
| సరిఫ్ سرف | మక్కా నుండి 10 కి.మీ. దూరంలో ఉన్న ఒక ప్రదేశం |
| సిద్రతుల్ ముంతహా سدرة المنتهى | సృష్టికర్త సింహాసనానికి దగ్గరలోని 7వ స్వర్గంలో చిట్టచివరి హద్దుకు చిహ్నంగా ఉన్న ప్రత్యేక వృక్షం. |
| సుబ్హానల్లాహ్ سبحان الله | అల్లాహ్ మహోన్నతుడు, పరమ పవిత్రుడు. |
| హజ్జుల్అక్బర్ الحج الأكبر | పశుబలి ఇచ్చే దినం (ఇస్లామీయ కాలెండరులోని 12వ నెలలోని 10వ దినం) |
| హజ్జుల్ అస్గర్ الحج الأصغر | ఉమ్రా - హజ్ దినాలలో కాకుండా వేరే దినాలలో ఆరాధనా సంకల్పంతో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన పద్ధతిలో చేసే మక్కా యాత్రలోని ఆచరణలు |
| హదథల్ అస్గర్ الحدث الأصغر | గాలి పోవటం, నీరుడు, మల మూత్రవిసర్జన మొదలైన వాటి వలన ఏర్పడిన అల్పమైన మలినావస్థ. |
| హదథల్ అక్బర్ الحدث الأكبر | లైంగిక స్రావం వలన ఏర్పడిన మలినావస్థ. ఈ స్థితి భార్యాభర్తల సంభోగం లేదా ఏదేని ఇతర కారణాల వలన జరిగిన వీర్యస్ఖలనం వలన ఏర్పడుతుంది. |
| హరూరియ్యా الحرورية | సదాచారాలు వదిలేసిన ఒక ప్రత్యేక ఛాందస మతవర్గం. |
| హశ్బాఅ الحصباء | హజ్ యాత్రికులు తమ హజ్ లోని ఆరచణలన్నీ పూర్తి చేసుకుని, చేరుకునే మక్కా పొలిమేర్లలోని ఒక ప్రదేశం. |
| హజ్ | ప్రత్యేక దినాలలో, ప్రత్యేక ప్రాంతంలో (మక్కాలో) ప్రత్యేక పద్ధతిలో ఆచరించే పవిత్ర ఏకదైవారాధనా |

| | |
|---|---|
| الحج | యాత్ర. మక్కా మరియు దాని పరిసర ప్రాంతాలలో ఇస్లామీయ కేలెండరులోని పన్నెండవ నెల 8వ తేదీ నుండి 13వ తేదీ వరకు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన పద్ధతి ప్రకారం చేసే ప్రత్యేక ఆరాధనలనే హజ్ అంటారు. |
| హజ్జ త్తమత్తఅ حج التمتع | కేవలం ఉమ్రా చేసే సంకల్పంతో పవిత్ర ఇహ్రామ్ స్థితిలోనికి ప్రవేశించే హజ్ విధానం. తవాఫ్ మరియు సయీ పూర్తయిన తర్వాత ఇహ్రామ్ పరిశుద్ధావస్థ నుండి బయటకు వచ్చేస్తారు. హజ్ దినాలలో నివాసమున్న చోటు నుండే మరల ఇహ్రాం స్థితిలోనికి ప్రవేశించి, హజ్ పూర్తి చేస్తారు. |
| హజ్జల్ ఇఫ్రాద్ حج الإفراد | కేవలం హజ్ మాత్రమే చేసే సంకల్పంతో ఇహ్రామ్ (పవిత్ర) స్థితిలోనికి ప్రవేశించటం. |
| హజ్జల్ ఖిరాన్ حج القران | ఉమ్రా మరియు హజ్ - రెండింటి కోసం వేర్వేరుగా కాకుండా ఒకే సంకల్పంతో పవిత్ర ఇహ్రామ్ స్థితి లోనికి ప్రవేశించటం. తవాఫ్ మరియు సయీ పూర్తయిన తర్వాత కూడా ఇహ్రామ్ పరిశుద్ధావస్థ నుండి బయటకు రాకుండా అలాగే ఉండి, హజ్ ఆచరణలు కొనసాగిస్తారు. |
| హజ్జల్ మబ్రూర్ الحج المبرور | న్యాయబద్ధంగా సంపాదించిన ధనంతో, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపిన పద్ధతిలో, అల్లాహ్ స్వీకరించే విధంగా ఎలాంటి తప్పులూ లేకుండా, దోషం రహితంగా, పరిపూర్ణంగా హజ్ యాత్ర పూర్తిచేయుటం. |
| హజ్జతుల్ వదా حجة الوداع | మరణించటానికి ముందు, చివరి సంవత్సరంలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన అంతిమ హజ్ యాత్ర. |
| హదీ الهدي | హజ్ యాత్రలో, ఇంకా వేరే సందర్భాలలో అర్పించే బలి పశువు (ఒంటె, ఆవు, గొర్రె లేదా మేక). |

**హదీథ్ الحديث** బహువచనం - అహాదీథ్. ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వసల్లం యొక్క ఆదేశాలు, ఆచరణలు, అనుమతించబడిన విషయాలు.

**హనీఫ్ الحنيف** స్వచ్ఛమైన ఇస్లామీయ ఏకదైవత్వం. (ఇతరులను కాకుండా, కేవలం అల్లాహ్ ను మాత్రమే ఆరాధించటం)

**హబలుల్ హబలహ్ حبل الحبلة** హబలుల్ హబలహ్ అనే వ్యాపారపద్ధతి రెండు విధాలుగా ఉన్నది. మొదటి విధానం - జన్మించక మునుపే అంటే తల్లి గర్భంలో ఉండగానే, పశు సంతానాన్ని అడ్వాన్సుగా డబ్బులు ఇచ్చి కొనటం. రెండో విధానంలో అమ్మకానికి పెట్టిన పశువుల సంతానాన్ని తిరిగి తమకే వాపసు ఇచ్చే షరతుపై అమ్మటం. ఈ రెండు రకాల క్రయవిక్రయాలు నిషేధించబడినవి.

**హబ్లా الحبلى** ఒక రకమైన ఎడారి చెట్టు.

**హమ్స్ حمس** ఖురైషీయుల ఒక తెగ, దాని సంతానం మరియు దాని మిత్రమండలి హుమ్స్ అని పిలువబడేవారు. ఈ పదం వీరావేశాన్ని మరియు కాఠిన్యాన్ని సూచిస్తుంది. వారిలా పలికేవారు - "మేము అల్లాహ్ యొక్క ప్రజలం మరియు మేము మక్కా సరిహద్దులు దాటి బయటికి వెళ్ళం. ఇతరుల కంటే తామే ఉన్నతులం" అని వారు పలికేవారు.

**హయాఅ الحياء** అనేక విస్తృత భావాలు ఈ పదంలో ఇమిడి ఉన్నాయి. అణుకువ, నమ్రత, సిగ్గు, వినయం, ఆత్మగౌరవం, సంకోచం, బిడియం, లజ్జ, గౌరవం, మానం, ప్రతిష్ఠ... మొదలైనవి. ఇది రెండు రకాలుగా ఉంటుంది. మంచి మరియు చెడు. మంచి హయ అనేది అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నిషేధించిన ఏదైనా నేరం,

| | |
|---|---|
| | పాపం, దోషం, అపరాధం చేయటానకి సిగ్గుపడటం. చెడు హయ అనేది అల్లాహ్ మరియు ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆజ్ఞాపించిన పనిని చేయటానికి సిగ్గు పడటం. (సహీహ్ బుఖారీ 1వ గ్రంథం హదీథ్ నెం. 8) |
| హరమ్ الحرم | మక్కా (కాబాగృహం, మదీనా (మస్జిదె నబవీ) లోని అత్యంత పవిత్ర మస్జిద్ లు. |
| హరామ్ الحرام | ఇస్లామీయ ధర్మంలో నిషేధింపబడిన, నిషిద్ధమైన, అశాస్త్రీయమైన, మరియు ఇస్లాం ధర్మ చట్టాన్ని అనుసరించి శిక్షార్హమైన పనులు. |
| హర్జ్ الهرج | చంపటం, హత్య చేయటం |
| హర్బహ్ الحربة | చిన్న ఈటే (బల్లెం, బరిసె) |
| హర్రాహ్ الحرة | మదీనా పట్టణానికి దగ్గర లోని నల్లటి రాళ్ళతో కప్పబడిన ప్రఖ్యాత రాతి ప్రదేశం. |
| హలాల్ الحلال | ఇస్లామీయ ధర్మం అనుమతించనవి, సమ్మతించినవి, ఇస్లామీయ చట్టబద్ధమైనవి. |
| హవాజిన్ الهوازن | ఖురైషీ వంశంలోని ఒక తెగ. |
| హవాలహ్ الحوالة | ఒకరి అప్పును మరొకరికి బదిలీ చేయటం. రుణగ్రస్తుడి అప్పుల బాధ్యతను వేరొకరు తనపై తీసుకుని, తద్వారా అతడిని అప్పుల నుండి విముక్తి చేసే అగ్రిమెంటు. |
| హిఖ్ఖాహ్ الحقة | మూడు సంవత్సరాల వయస్సు కలిగిన ఆడ ఒంటె. |
| హిజాబ్ الحجاب | తల నుండి పాదాల వరకు మొత్తం శరీరాన్ని కప్పే, ముస్లిం స్త్రీలు వినియోగించే ప్రత్యేక పొడువాటి దుస్తులు. |

| | |
|---|---|
| హిజ్ర్ الحجر | కాబా గృహానికి ఉత్తరంగా అర్ధ చంద్రాకారంలో ఉన్న, కప్పులేని భాగం. |
| హిజ్రహ్ الهجرة | భాషాపరంగా దీని అర్థం - వలస పోవటం. ఇది క్రింద తెలిపిన విధంగా వాడుకలో ఉన్నది - 1) ముస్లింలు, తమ ధర్మాచారాలను సరిగ్గా పాటించే సంకల్పంతో, ఇస్లాం విరోధ శత్రుదేశాల నుండి సురక్షిత ప్రాంతాలకు వలస వెళ్ళటం. 2) మక్కా నుండి అబిసీనియా (ఇథియోపియా) కు వలస పోయి, ఆ తర్వాత మదీనా కు చేరిన ముస్లింలు. 3) మక్కా నుండి మదీనాకు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వలస వెళ్ళటం 4) ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం, మక్కా నుండి మదీనాకు వలస పోయినప్పుడు ప్రారంభమైన ఇస్లామీయ కాలెండరు. |
| హిదానహ్ الحضانة | పిల్లల పాలనా పోషణ మరియు సంరక్షణ. |
| హిన్నా الحناء | గోరింటాకు చెట్టు. |
| హిబహ్ الهبة | కేవలం అల్లాహ్ కోసం ఇతరులకు ఏదైనా బహుమతి ఇవ్వటం. |
| హిమ الحمى | పశువులు మేసే వ్యక్తిగత (స్వంత) పచ్చిక బయలు. |
| హిమ్యాన్ حميان | ఒక రకమైన బెల్టు. దీనిలోని ఒక భాగం డబ్బులు ఉంచుకోవటానికి వాడబడుతుంది. |
| హిరా حراء | మక్కా పట్టణానికి దగ్గరలో ఉన్న ఒక పర్వతంలోని ప్రఖ్యాత గుహ. |
| హిలాబ్ حلاب | ఒక రకమైన సుగంధ ద్రవ్యం (అత్తరు) |
| హుక్మ్ الحكم | అల్లాహ్ ఆజ్ఞలకు అనుగుణంగా ఇవ్వబడే ఇస్లామీయ చట్టబద్ధ న్యాయాత్మక తీర్మానం. |
| హుజ్రహ్ الحجرة | ప్రాంగణం లేదా గది. |

**హుదాఅ الحداء** ఒంటెల నడకను వేగం చేసేందుకు వాటి చోదకులు లయబద్ధంగా పాడే పాటలు, కవితలు.

**హుదూద్ الحدود** హద్ అనే పదానికి బహువచనం. తప్పని సరిగా ఆచరించమని ఆజ్ఞాపించిన వాటిని మరియు అస్సలు చేయవద్దని నిషేధించిన వాటిని వేరు పర్చే సరిహద్దు రేఖ. దీనిని అల్లాహ్ నిర్ణయించినాడు.

**హుదైబియహ్ الحديبية** మక్కా నుండి జిద్దా పట్టణానికి వెళ్ళే దారిలో దాదాపుగా 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక ప్రసిద్ధ ప్రదేశం. 6వ హిజ్రీ సంవత్సరంలో ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన సహచరులతో ఉమ్రా యాత్ర కోసం మక్కా చేరుకోగా, ఖురైషీయులు వారిని ఇక్కడ ఆపివేశారు. ఇరుపక్షాల మధ్య జరిగిన సంప్రదింపుల ఫలితంగా, ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖురైషీయుల మధ్య ఇక్కడ ఒక ఒప్పందం జరిగినది.

**హునైన్ الحنين** మక్కా మరియు తాయిఫ్ పట్టణాల మధ్య ఉన్న ఒక లోయ. ఇక్కడ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మరియు ఖురైషీ బహుదైవారాధకులకు మధ్య భీకర యుద్ధం జరిగినది.

**హుబల్ هبل** ఇస్లాం ధర్మానికి పూర్వపు అజ్ఞానకాలంలో కాబా గృహంలో ఉండిన ఒక విగ్రహం పేరు.

**హూర్ الحور** అల్లాహ్ సృష్టించిన అత్యంత సౌందర్యవంతులైన దివ్యస్త్రీలు. వీరంతటి అందమైన వారు ఆదం (అలైహిస్సలాం) సంతతిలో సృష్టింపబడలేదు. వీరు తెల్లటి కళ్ళలో, అతి నల్లటి కంటిపాప కలిగి ఎంతో ఆకర్షణీయంగా ఉంటారు.

**ఇన్షాఅల్లాహ్ భవిష్యత్తులో మరికొన్ని పదములు చేర్చబడును.**